Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
6-10-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 336

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## ఆన్‌లైన్ బెట్టింగ్ ఉచ్చులో యువత

ఎడాపెడా అప్పులతో కుటంబాలు దివాళా

ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్న అప్పులు

నిజామాబాద్ ఘటన తాజా ఉదాహరణ

మిగతా 2లో



## కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల

9.4కోట్ల రైతుల ఖాతాల్లో రూ.20వేలకోట్లు జమ

మహారాష్ట్రలో ప్రారంభించిన ప్రధాని మోడీ

# మూసీ బాధితులకు పూర్తి అండ



వారిని అన్ని విధాలుగా ఆదుకుంటాం

రాజకీయ పబ్బం గడుపుకునే వారిని నమ్మొద్దు

రెండులక్షలపైన ఉన్న రుణాలు చెల్లిస్తే..2 లక్షలు చెల్లిస్తాం

పేదల కోసం చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం

కాకా జయంతి సభలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): మూసి నిర్వాసితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని, వారికి అన్ని విధాలుగా అండగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వారందరినీ ఆదుకుంటుందన్నారు. ఎవరినీ అనాథలను చేయబోమన్నారు. ప్రత్యామ్నాయం చూపిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాదు.. ఎవరైనా వచ్చి రెచ్చగొడితే వారి మాటలను నమ్మొదని, వారి ఫామ్ హౌజ్‌లను కాపాడుకోవడానికే డ్రామాలాడుతున్నారని సీఎం విమర్శించారు. అలాగే రైతు రుణామఫీ కాని వారు కలెక్టరేట్ల్‌ఓ దరఖాస్తు చేయాలన్నారు.

- మిగతా 2వ పేజీలో



## ఎన్‌కౌంటర్ మృతుల్లో 13 మంది మహిళా నక్సల్స్

మొత్తం 31మంది మావోయిస్టుల మృతి

దంతెవాడకు మృతదేహాలు.. 15 గుర్తింపు

మృతుల్లో తెలంగాణ వారు లేరు: బస్తర్ ఐజీ

మావోయిస్టుల చూపు తెలంగాణ వైపు..

వరంగల్: ఛత్తీస్‌గఢ్ అడవులు ఇక తమకు ఎంతమాత్రం సురక్షితం కాదని మావోయిస్టులు భావిస్తున్నారా? ఇరవై ఏళ్లుగా దండకారణ్యం కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న మావోయిస్టులు అక్కడే ఉంటే క్యాడర్‌ను మరింతగా

- మిగతా 2వ పేజీలో

## రేవంత్ సహా మంత్రులను వదిలేది లేదు



2లో

పరువు నష్టం దావా వేసి కోర్టుకు ఈడుస్తాం

రైతులను మోసం చేసి ఆగం పట్టించారు

మూసీ బాధితులకు నిద్రలేకుండా చేశారు

కందుకు రైతు ధర్నాలో బిఆర్ఎస్ నేత కెటిఆర్

రంగారెడ్డి,(క్రైమ్ మిర్రర్): దిక్కుమాలిన మాటలు,రోతపుట్టించే మాటలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఆయన మంత్రివర్గాన్ని విడిచిపెట్టే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా త్వరలోనే పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని కందుకూరులో మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో

- మిగతా 2వ పేజీలో



## హరియాణా హస్తానిదే!

అన్ని ఎగ్జిట్ పోల్స్‌లో సంపూర్ణ ఆధిక్యం

హ్యాట్రిక్ వేటలోని బీజేపీకి చుక్కెదురు

జమ్మూ-కశ్మీర్‌లో హంగ్.. బీజేపీకి 27

ఎన్సీ- కాంగ్రెస్ కూటమి వైపే మొగ్గు..!

8న రెండు రాష్ట్రాల్లోనూ ఓట్ల లెక్కింపు

హరియాణాలో 61.19 శాతం పోలింగ్

2లో



## తిరుమలలో విఐపి సంస్కృతి తగ్గాలి

విఐపిల కోసం అనవసర హడావిడి చేయరాదు

ఆధ్యాత్మికత ఉట్టిపడేలా పరిసరాలు ఉండాలి

తిరుమల పవిత్రత పెంచి..నమ్మకం కలిగించాలి

ప్రశాంతతకు భంగం వాటిల్లకుండా చూసుకోవాలి

భవిష్యత్ నీటి అవసరాలకు తగ్గట్లుగా ప్రణాళికలు చేయాలి

కొండల్లో అటవీప్రాంత విస్తీరణం పెరిగేలా చేయండి

భక్తుల ఫిర్యాదులు, అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలి

తిరుమల అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష

తిరుమల, (క్రైమ్ మిర్రర్): తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలని సీఎం చంద్రబాబు టీటీడీని అదేశించారు. ప్రముఖులు వచ్చినప్పుడు హడావుడి కనిపించకూడదన్నారు. సింపుల్‌గా, ఆధ్యాత్మిక ఉట్టిపడే పరిసరాలు ఉండాలి తప్ప ఆర్భాటం, అనవసర వ్యయం వద్దని సూచించారు.

- మిగతా 2వ పేజీలో



# మూసీ బాధితులకు పూర్తి అండ

## ఎన్‌కౌంటర్ మృతుల్లో 13 మంది మహిళా నక్సల్స్

(మొదటి పేజీ తరువాయి)

నష్టపోతామనే అంచనానికొచ్చేశారా? ప్రస్తుతం వారు తెలంగాణ వైపు చూస్తున్నారా? కొన్నాళ్లుగా దండకారణ్యంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిపెట్టడం.. పలు విభాగాలకు చెందిన కేంద్ర బలగాలతో విరామం లేకుండా కూంబింగ్ నిర్వహిస్తుండటం.. తరచూ భారీ ఎన్‌కౌంటర్లు జరుగుతుండటం.. పెద్ద ఎత్తున ఉద్యమకారులను కోల్పోతుండటంతో మావోయిస్టులు పునరాలోచనలో పడ్డట్టు సమాచారం. అప్పటి సీపీఐ (ఎంఎల్) పీపుల్స్‌వార్ నక్సల్స్ గ్రూపు తన ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో దేశంలో బలమైన నక్సల్స్ ఉద్యమాన్ని నడుపుతున్న మరో రెండు విప్లవ సంఘాలైన మావోయిస్టు, కమ్యూనిస్టు సెంటర్ ఆఫ్ ఇండియా (ఎంసీసీ), సీపీఐ (ఎంఎల్) నక్సల్బరీ గ్రూపులతో విలీనమై సెప్టెంబరు 21, 2004లో సీపీఐ (మావోయిస్టు)గా ఏర్పడింది. ఉమ్మడి ఏపీలో బలమైన శక్తిగా ఉన్న పీపుల్స్‌వార్ మావోయిస్టు పార్టీగా మారటంతో అప్పటి వైఎస ప్రభుత్వం నక్సలైట్లపై ఉక్కుపాదం మోపింది. ఫలితంగా అప్పట్లోనే మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌కు మకాం మార్చారు. ఈ క్రమంలో సెప్టెంబరు 21వ తేదీ నుంచి అక్టోబరు 30వ తేదీ వరకు 20 ఏళ్ల వార్షికోత్సవాలను మావోయిస్టులు జరుపుకొంటున్న నేపథ్యంలో శుక్రవారం ఆ పార్టీకి అత్యంత భారీ ఎదురుదెబ్బ తగిలింది.నారాయణ్‌పూర్- దంతేవాడ అడవుల్లో శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు మృతిచెందారు. ఇది మావోయిస్టు పార్టీకి ఆవిర్భావ ఉత్సవాల వేళ భారీ షాక్‌గా భావిస్తున్నారు. ఇటీవల పలు ఎన్‌కౌంటర్లలో మావోయిస్టు పార్టీ పెద్ద సంఖ్యలో కేడర్‌ను కోల్పోయింది. కారణం.. 2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకొచ్చాక ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా నక్సల్స్ ఏరివేతే లక్ష్యంగా పలు ఆపరేషన్లు మొదలు పెట్టారు. వీటిలో ప్రధానంగా ఆపరేషన్ ప్రహార్, ఆపరేషన్ కగార్‌లతో కేంద్ర బలగాలు దండకారణ్యంలో మావోయిస్టులపై విరుచుకుపడుతున్నాయి. 2024 జనవరి నుంచి జూలై వరకే పోలీసు దాడుల్లో 171 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు.

## కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల

(మొదటి పేజీ తరువాయి)

**ముంబై,(క్రైమ్ మిర్రర్):** ప్రధాని నరేంద్ర మోదీ కిసాన్ సమ్మాన్ నిధి విడుదల చేశారు. మహారాష్ట్ర పర్యటనలో భాగంగా వాశింలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నిధుల విడుదలను ప్రారంభించారు. 18వ విడుతలో 9.4కోట్ల మంది రైతుల ఖాతాల్లో దాదాపు రూ.20వేలకోట్లు జమ కానున్నాయి. ఈ సందర్భంగా నమో షెత్కారీ మహాసమ్మాన్ నిధి యోజన సైతం ప్రారంభించారు. దేశవ్యాప్తంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం ఏటా రూ.6వేల చొప్పున మూడు విడుతల్లో కిసాన్ సమ్మాన్ నిధిని నేరుగా రైతుల ఖాతాల్లో సమ చేస్తున్న విషయం తెలిసిందే. తొలి విడుతలో ఏప్రిల్ జూలై మధ్య.. రెండో విడుతలో ఆగస్టు- నవంబర్.. మూడో విడుతలో డిసెంబర్-మార్చి మధ్య కేంద్రం సాయాన్ని రైతులకు అందిస్తున్నది. ఇక ఇప్పటి వరకు రూ.3.45 లక్షల కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసింది. కిసాన్ నిధులు సమ కాని రైతులు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలని.. ఇందు కోసం అధికారిక వెబ్‌సైట్‌లో సంప్రదించాలని కేంద్ర సూచించింది. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, రాజీవ్ రంజన్ సింగ్, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్ పవార్, మంత్రి సంజయ్ రాథోడ్ పాల్గొన్నారు. వెబ్‌కాస్ట్ ద్వారా దేశ వ్యాప్తంగా 732 కృషి విజ్ఞాన కేంద్రాలు (కెవికెలు), 1 లక్షకు పైగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, 5 లక్షల కామన్ సర్వీస్ సెంటర్‌లతో సహా దాదాపు 2.5 కోట్ల మంది రైతులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్ ఉచ్చులో యువత

**నిజామాబాద్,(క్రైమ్ మిర్రర్):** ఆన్‌లైన్ బెట్టింగ్ ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపుతోంది. ఇదో వ్యసనంగా మారింది. ముఖ్యంగా యువత దీని ఉచ్చులో పడుతోంది. విచ్చలవిడిగా సెల్ ఫోన్ వాడకంతో అందులో యాప్‌లత ద్వారా ఎంతోమంది మోసపోయి, ఇల్లుగుల్ల చేసుకుంటున్నారు. సులభంగా డబ్బులు సంపాదించొచ్చనే ఆశతో ఎంతోమంది బెట్టింగులు ఆడుతున్నారు. ఆ క్రమంలో దానికి బానిసలుగా మారి అప్పుల పాలవుతున్నారు. వాటిని ఎలా తీర్చాలో అర్థం కాక చివరికి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఇలా తమతో పాటు కుటుంబం మొత్తాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారు. ఇలాంటి వారిలో విద్యార్థులే ఎక్కువగా ఉంటున్నారు. శ్రేయోభిలాషులు, పోలీసులు ఎంత హెచ్చరించినా బెట్టింగ్‌కు బానిసైన వారు వినే పరిస్థితిలో ఉండడం లేదు. అప్పుల ఊబిలో కూరుకుపోయి కుటుంబాలను రోడ్డు మీదకు తెస్తున్నారు. చివరికి ఆస్తులు అమ్మినా సరిపోనంతగా అప్పులు పేరుకుపోయి.. చివరికి కుటుంబం ఆత్మహత్య చేసుకుంటున్న ఘటనలు ఇటీవల పెరిగిపోయాయి. తాజాగా నిజామాబాద్ ఘటనే ఇందుకు నిదర్శనం.

(మొదటి పేజీ తరువాయి)




రెండు లక్షలపైగా ఉన్న రుణాల్లో పై మొత్తం చెల్లిస్తే ప్రభుత్వం 2లక్షలు చెల్లిస్తుందని అన్నారు. ఇంత కచ్చితంగా చెబుతున్నా బిఆర్ఎస్, బిజెపిలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాయని అన్నారు. రైతులు వారిని నమ్ముకుంటే నట్టేట ముంచుతారని గుర్తుంచుకోవాలన్నారు. శనివారం నాడు కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..మూసీ నిర్వాసితులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. మూసీ నిర్వాసితులు అధైర్యపడొద్దని.. ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. మూసీ బాధితులకు అండగా ఉన్నట్లు మాట్లాడే వారంతా పేదలకు ఏం చేద్దామో.. వారిని ఎలా ఆదుకుందామో చెప్పాలని కోరారు. ఇళ్లు ఇద్దామా.. డబ్బులు ఇద్దామా.. ప్రభుత్వ స్థలాలు ఇద్దామా.. అని విపక్ష నేతలను సీఎం ప్రశ్నించారు. హైదరాబాద్

నగరాన్ని నీటి ప్రమాదం నుంచి కాపాడాలని.. ప్రజల మంచి కోసమే ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. మూసీ దగ్గర ఉన్న వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరంలో ఒక్క కుటుంబమే లక్ష కోట్లు మింగిందంటూ కేసీఆర్ కుటుంబం టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు చేశారు. మూసి బాధితులు అందరిని ఆదుకోవడానికి పట్టుమని రూ. పదివేల కోట్లు కూడా కావన్నారు. పేదల కోసం పదివేల కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం వెనుకాడబోదన్నారు. ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు సచివాలయానికి రావాలని.. ప్రజలకు ఏం చేద్దామో చర్చిద్దామని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మూసీ విషంతో బతుకుతున్న నల్లగొండను ఎలా ఆదుకోవాలో చర్చిద్దామన్నారు. ఇలాగే వదిలేసి మూసీని మూసేద్దామా? అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ సబర్మతి రివర్ ఫ్రంట్ కోసం 64 వేల కుటుంబాలను తరలించారని.. కేవలం 16వేల కుటుంబాలకే పరిహారం ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటిదే హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ చేస్తే ఈటెల రాజేందర్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు.బీఆర్ఎస్ పార్టీ అకౌంట్‌లో రూ. 1,500 కోట్లు ఉన్నాయని.. అందులోంచి మూసీ బాధితులకు రూ. 500 కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. ఈ డబ్బులను మూసీ నిర్వాసితులకు పంచిపెడదా మన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్‌కు వెయ్యి ఎకరాలు ఉందని.. అందులోకి 500 ఎకరాలు దానం చేస్తే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తానని సీఎం అన్నారు. కేటీఆర్‌కు జన్వాడలో 50 ఎకరాల ఫామ్ హౌజ్ ఉందని.. అందులో 25 ఎకరాలు ఇవ్వాలన్నారు. 'ఇవన్నీ దోచుకున్నవే కదా? మీ తాతల నుంచి వచ్చినవి కాదు కదా 2009 నుంచి మీ ఆస్తులు ఎలా పెరుగుతూ వచ్చాయి.' అని కేటీఆర్‌ను సీఎం రేవంత్ ప్రశ్నించారు. రేస్ కోర్సు బయటకు తరలిద్దామని.. అంబర్‌పేటలో ఉన్న పోలీస్ అకాడమిని బయటకు తరలిద్దామన్న సీఎం.. అందులో పేదలకు ఇళ్లు కట్టిద్దామని చెప్పారు. పేదలకు న్యాయం చేయడానికి ఒక కమిటీని వేస్తామని.. అందులో ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు, పొన్నం ప్రభాకర్‌ను సభ్యులుగా నియమిస్తామన్నారు. పేదల బాధ తనకు తెలుసునని.. ఏ పని చేసినా అడ్డుపడొద్దని రేవంత్ విజ్ఞప్తి చేశారు. కేటీఆర్ దీక్షపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. రెండు లక్షల వరకు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేశామని సీఎం పునరుద్ఘాటించారు. రెండు లక్షలపైన రుణం ఉన్న వారికి.. పైన డబ్బులు కడితే మిగతావి ఇస్తామని చెప్పామన్నారు. రుణమాఫీ జరగలేదని కేటీఆర్ దీక్ష చేపట్టారని విమర్శించారు. రెండు లక్షల పైనున్న వాళ్లకు మాత్రమే రుణమాఫీ జరగలేదని సీఎం వివరించారు. రైతులు ఎవరూ వీరిని నమ్మొద్దని హితవు చెప్పారు రేవంత్. ఏమైనా సమస్యలుంటే కలెక్టర్‌ను కలిసి అడగాలని.. సమస్యను పరిష్కరిస్తారన్నారు. సోషల్ మీడియాతో అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ నాయకులు కలలు కంటున్నారని.. చిల్లర పనులు చేస్తే చర్లపల్లి జైలుకు వెళతారని చురకలంటించారు సీఎం. ఇదే సమయంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు మంత్రి పదవిపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో వెంకట స్వామి కుటుంబం పాత్ర ఖచ్చితంగా ఉంటుందన్నారు. అంతేకాదు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ మరుగున పడొద్దని కాకా ఆలోచించారన్నారు. సోనియాగాంధీ, ప్రణబ్ ముఖర్జీని ఒప్పించి టీఆర్ఎస్‌తో పొత్తు కుదిర్చారన్నారు. టీఆర్ఎస్‌కు 42 ఎమ్మెల్యే, 5 ఎంపీ సీట్లు ఇప్పించడానికి ప్రధాన కారణం కాకా నే అని అన్నారు. కాకా వల్లనే ఆనాడు బీఆర్ఎస్(టీఆర్ఎస్) బలపడిందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత అసూయతో కాకాను వదిలేశారని సీఎం విమర్శించారు. మల్లిఖార్జున ఖర్గే సూచనతో వివేక్ వెంకటస్వామిని తిరిగి కాంగ్రెస్‌లోకి తీసుకువచ్చానని రేవంత్ రెడ్డి చెప్పారు. వెంకటస్వామి సూచన మేరకే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టారని.. తుమ్మిడి హట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును నిర్మిస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ నిర్మించిన కాళేవ్వరం ప్రాజెక్టు మన కళ్లముందే కట్టడం, కూలిపోవడం కూడా జరిగిందని సీఎం విమర్శించారు.

## తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలి

(మొదటి పేజీ తరువాయి)

తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని చంద్రబాబు హితవు పలికారు. తిరమలలోని పద్మావతి అతిథి గృహంలో టీటీడీ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, టీటీడీ ఈవో శ్యామల రావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి సహా ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్షలో టీటీడీ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సూచనలు చేశారు. కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించకూడదని గట్టిగా చెప్పారు. ప్రశాతంతకు ఎక్కడా భంగం కలగకూడదన్న చంద్రబాబు.. ఏ విషయంలో కూడా రాజీ పడొద్దని ఆదేశించారు. ఈ మధ్య కాలంలో జరిగిన రాజకీయ హడావుడిని దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు ఈ సూచన చేసినట్టు కనిపిస్తోంది. భవిష్యత్ నీటి అవసరాలకు తగ్గట్లు నీటి లభ్యత ఉండేలా చూసుకోవా లని తిరుమల తిరుపతి దేవస్థాన అధికారులను అప్రమత్తం చేశారు చంద్రబాబు. ముందస్తు ప్రణాళికకు సిద్ధం చేయాలన్నారు. అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతంపైగా పెంచాలని అధికారులకు సూచించారు అటవీ సంరక్షణతోపాటు అడవుల విస్తరణ కోసం వచ్చే 5 ఏళ్లకు ప్రణాళికకు రూపొందించాలని అన్నారు. బయోడైవర్సిటీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. టీటీడీ సేవలపై భక్తుల నుంచి స్పందన తీసుకునే విధానంపై సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. వచ్చిన ప్రతి భక్తుడు తమ అనుభవాలపై అభిప్రాయాలు చెప్పే అవకాశం కల్పించాలన్నారు. భక్తుల సూచనలు, సలహాల ఆధారంగా సేవలపై టీటీడీ పనిచేయాలని అప్‌డేట్ చేస్తూ ఉండాలని సూచించారు. ఒక్క టీటీడీలోనే కాకుండా అన్ని దేవాలయాల్లో భక్తుల అభిప్రాయాలు తీసుకునే విధానం తీసుకురావాలని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డిని ఆదేశించారు. లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం నాణ్యత పెరిగిందని భక్తులు చెబుతున్నారన్న చంద్రబాబు...ఎల్లప్పుడూఇది కొనసాగాలని ఆదేశించారు. మరింత మెరుగుపడేలా చూడాలన్నారు. ప్రసాదాల తయారీలో వాడే పదార్థాల నాణ్యత బాగుండేలా చూడాలన్నారు. అత్యుత్తమ పదార్థాలు మాత్రమే వాడాలని సూచించారు. టీటీడీ సిబ్బంది భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలన్న సీఎం... దేశ విదేశాల నుంచి వచ్చేవారు హ్యాపీగా వెళ్లేలా చూడాలన్నారు. దురుసు ప్రవర్తన అనేది ఎక్కడా ఉండకూడదని హెచ్చరించారు. భక్తులు సంతృప్తితో, అనుభూతితో కొండ నుంచి తిరిగి వెళ్లాలని హితవు పలికారు. తిరుమల పేరు తలిస్తే ఏడుకొండల వాడి వైభవం, ఆధ్యాత్మిక మాత్రమే చర్చకు రావాలన్నారు. స్విమ్స్ సేవలు కూడా మెరుగుపరచాలన్నారు.ఇదొక ప్రత్యేకమైన క్షేత్రమని... తిరుమల పవిత్రత కాపాడడం, ఆధ్యాత్మిక విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరిం చాలన్నారు. ఈ సమీక్ష అనంతరం తిరుమలలో వకుళమాత సెంట్రలైజ్డ్ కిచెన్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం అక్కడ కూడా అధికారులకు పలు సూచనలు చేశారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, తిరుమల వెంకటేశ్వర స్వామికి పూర్వ వైభవం తీసుకొస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్టీఆర్ హయాంలో తిరుమలలో అన్నదానం ప్రారంభమైందని గుర్తుచేశారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా నిత్యం మూడు లక్షల మందికి అన్నదానం చేస్తున్నామని వివరించారు. తిరుమల గిరుల్లో గోవింద నామాలే వినిపించాలని అధికారులకు స్పష్టం చేశారు.

## రేవంత్ సహా మంత్రులను వదిలేది లేదు


కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. దిక్కుమాలిన నోటలు, రోత పుట్టించే మాటలు మాట్లాడే ముఖ్యమంత్రిని విడిచిపెట్టం. నీ గబ్బు మాటలకు నీ మంత్రుల చెడ్డ మాటలకు సమాధానం చెబుతాం.ఇక నుంచి వదిలిపెట్టం. నాపై ఆరోపణలు చేసిన మంత్రిపై ఆల్రెడీ పరువు నష్టం దావా వేశాను. ముఖ్యమంత్రి మీద కూడా తొందర్లనే వేస్తా.. అడ్డగోలుగా మాట్లాడిన మంత్రిగారిని విడిపెట్టను.. క్షమాపణ చెప్పేదాకా వదిలిపెట్టను. అటు క్రిమినల్, ఇటు సివిల్ డిఫమేషన్ రెండు సూట్లు వేస్తాను.. వదిలిపెట్టే ప్రసక్తే లేదు. తప్పే చేయనప్పుడు ఎవని అయ్యకు కూడా భయపడం. ఏం చేసుకుంటవో చేస్కో అని మోదీకే చెప్పినం. ఈ చిట్టి నాయుడు ఎంత మనకు.. అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం అయిండు. ఇక ఆగుతలేడు. పెద్దోని అయిపోయానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు అని కేటీఆర్ మండిపడ్డారు. సబితక్క ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్‌లు ఉన్నాయట. మరి అవి ఎక్కడున్నాయో చెబితే మేమే కూలగొడుతాం. సబితక్క బిడ్డకు కూడా ఉందట. అది కూడా చూపిస్తే కూలగొడుతాం. మాట్లాడితే కూలగొడుతా అంటున్నావ్.. అది నీ ఇష్టం. రేవంత్ రెడ్డి నీ కళ్లు చల్లబడుతాయి అనుకుంటే.. మావి కూలగొట్టి అక్కడికి ఆపేయ్. పేదవాళ్లవి మాత్రం కూలగొట్టకు.. వారి ఇండ్లను ముట్టుకోవడం బంద్ చేయ్. ఇవాళ రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే బాధ అనిపిస్తుంది. ఒక దిక్కేమో రైతు గోస.. హైదరాబాద్ పోతే మూసీ బాధితుల రోదన. మూసీ పరివాహక ప్రాంతంలో 50 ఏండ్ల నుంచి ఇల్లు కట్టుకుంటే ఆక్రమణదారులు, కబ్జాదారులు అంటున్నాడు రేవంత్ రెడ్డి. మీ కాంగ్రెస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్లు చేసే.. ఇన్ని రోజులు పైసలు దొబ్బితింటివి. ఇప్పుడేమో కబ్జాకోరులు అని మాట్లాడుతున్నావు. నీకు చిత్తశుద్ధి ఉంటే.. కొడంగల్‌లోని రెడ్డి కుంటలో నీ సొంత ఇల్లు ఉంది.. దమ్ముంటే దాన్ని కూలగొట్టి.. పేదోళ్ల వద్దకు రా అని సవాల్ చేస్తున్నా. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న మీ అన్న తిరుపతి రెడ్డి ఇల్లు కూలగొట్టు. అప్పటికీ కడుపు మంట చల్లారకంటే మావి కూలగొట్టు.. కానీ పేదల ఇండ్ల వద్దకు రావొద్దని కేటీఆర్ చెప్పారు.

## హరియాణా హస్తానిదే!

న్యూఢిల్లీ,అక్టోబర్5(ఆర్ఎన్ఎ): హర్యానాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసే అవకాశం ఉందని ఎగ్జిట్ పోల్ సర్వేలు ప్రకటించాయి. పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం.. కాంగ్రెస్- 55, బీజేపీ- 26, ఐఎన్ఎల్డీ 2-3, జేజేపీ 0-1, ఇండిపెండెంట్లు 3-5 స్థానాలు గెలిచే అవకాశం ఉంది. హర్యానాలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అధికారం చేపట్టాలంటే 46 సీట్లు కైవసం చేసుకోవాలి. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యంలో ఉన్నట్లు పీపుల్స్ పల్స్ ప్రకటించింది. తన ప్రత్యర్థి బీజేపీపై 7 నుంచి 8 శాతం ఓట్ల ఆధిక్యత ప్రదర్శించే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసింది. పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం.. హర్యానాలో కాంగ్రెస్ పార్టీకి 45 శాతం, బీజేపీకి 38 శాతం, ఐఎన్ఎల్డీ-బీఎస్పీ కూటమికి 5.2 శాతం, ఆప్ పార్టీకి 1 శాతం, జేజేపీకి 1 శాతం లోపు, ఇతరులకు 10 శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉంది. సీఎం ఎవరైతే బాగుంటుందన్న అంశంపైనా ప్రజలు తమ అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టారు. కాంగ్రెస్ వైపే మొగ్గు చూపారు. సీఎల్పీ లీడర్ భూపీందర్ సింగ్ హూడాకు 39 శాతం, సిట్టింగ్ సీఎం నయాబ్ సింగ్ సైనీకి 28 శాతం, కాంగ్రెస్ ఎంపీ కుమారీ సెల్జాకు 10 శాతం, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు 6 శాతం మంది ఈ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి కావాలని మద్దతిస్తున్నారని పీపుల్స్‌పల్స్ పేర్కొంది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ మధ్యే ఉంటుందని పీపుల్స్ పల్స్ సర్వే పేర్కొంది. ప్రాంతీయ పార్టీలు ఇండియన్ నేషనల్ లోక్‌దళ్, జననాయక్ జనతా పార్టీలు బలహీనపడ్డాయని సర్వే నివేదికలో పేర్కొంది. ఈ ఎన్నికల్లో స్థానిక అంశాలు ప్రభావితం చేశాయని అంచనా వేసింది. స్థానిక ఎమ్మెల్యే పనితీరు, మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల ఆధారంగా ప్రజలు ఓటు వేశారని పీపుల్స్ పల్స్ తెలిపింది.

# వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

## గాయత్రీదేవిగా భద్రకాళి అమ్మవారు



**వరంగల్,(క్రైమ్ మిర్రర్):** ప్రసిద్ధ భద్రకాళీ అమ్మవారి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి అభిషేకాలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భద్రకాళీ అమ్మవారిని గాయత్రీదేవిగా సర్వాంగ సుందరంగా అలంకరించారు. దర్శించుకునేందుకు భక్తులు ఆలయ ప్రాంగణంలో క్యూలైన్లలో బారులు తీరారు. భద్రకాళీ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. దర్శనమిస్తున్నారు. ఉత్సవాల్లో రెండో రోజైన శుక్రవారం అమ్మవారు అన్నపూర్ణేశ్వరిగా దర్శనమిచ్చారు. ఉదయం మకర, సాయంత్రం చందప్రభ వాహనంపై ఊరేగారు. తొమ్మిది రోజులపాటు జరిగే ఉత్సవాలలో అమ్మవారు రోజుకో అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ధ్వజారోహణంతో మొదలయ్యే శరన్నవరాత్రి ఉత్సవాలు, తెప్పోత్సవంతో ముగియనున్నాయి. ద్రాద్రి సీతారామచంద్రస్వామివారి ఆలయంలో దేవిశరన్నరాత్రి మహోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. లక్ష్మీతాయరు అమ్మవారు సంతానలక్ష్మిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. అమ్మవారికి మహానివేదన, అనంతరం మహిళలతో సామూహిక కుంకుమార్చన నిర్వహిచారు. అమ్మవారికి సాయంత్రం విశేష దర్బారు సేవ, మంత్రపుష్పం, తిరువీధి సేవ నిర్వహిస్తారు. ఇక మెదక్ జిల్లాలోని ఏడుపాయల వనదుర్గ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మూడో రోజైన నేడు అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అమ్మవారికి అభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన పూజలు నిర్వహించారు.

# యాదాద్రిలో వైభవంగా గిరిప్రదక్షిణం




**యాదగిరిగుట్ట,(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి పుణ్యక్షేత్రంలో శనివారం ఉదయం భక్త జనులు 'గిరి ప్రదక్షిణ' చేపట్టారు. యాదాద్రీశుడైన నారసింహుడి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవస్థానం ఈ గిరి ప్రదక్షిణ నిర్వహించింది. ఇందులో పాల్గొనేందుకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. తొలుత వైకుంఠ ద్వారం వద్ద పూజలు చేసి ప్రదక్షిణలో పాల్గొన్నారు. ఆలయ ఈవో భాస్కరరావు, ధర్మకర్త నరసింహమూర్తి, వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన భక్త బృందాలు పాల్గొన్నాయి.

# చెరువు కబ్జా చేసిన ఎన్ కన్వెన్షన్ నిర్మాణం

## నాగార్జునపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

## మాదాపూర్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అక్కినేని నాగార్జున పై మాదాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు. తమ్మిడికుంట చెరువు కబ్జాచేసి ఔకన్వెన్షన్ నిర్మించారని పోలీసులకు ఫిర్యాదు అందింది. మాదాపూర్ పోలీసులకు జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి ఫిర్యాదు చేశారు. నాగార్జునపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని భాస్కరరెడ్డి పోలీసులను కోరారు. లీగల్ ఒపీనియన్‌కు పంపించారు మాదాపూర్ పోలీసులు. నాగార్జునకు చెందిన ఔ కన్వెన్షన్‌ను ఇటీవలే కూల్చివేసిన విషయం తెలిసిందే. చెరువును కబ్జా చేసి ఔ కన్వెన్షన్ నిర్మించారని హైడ్రా దాన్ని కూల్చివేసింది. తుమ్మిడికుంట చెరువులో 3 ఎకరాల 30 గుంటల భూమిని ఆక్రమించి ఔ కన్వెన్షన్ కట్టారని ఎప్పటి నుంచో ఆరోపణలు ఉన్నాయి. కాగా దాని పై హైడ్రాకు మరోసారి ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులు పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. చెరువు ఆక్రమణకు గురైనట్టు నిర్ధారించి..కూల్చివేతలకు ఆదేశాలు ఇచ్చారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య.. జంబో జేసీబీలతో కన్వెన్షన్‌ను గంటల వ్యవధిలోనే అధికారులు కూల్చివేశారు. కాగా దీని పై నాగార్జున స్పందిస్తూ.. ఆ భూమి పట్టా భూమి అని.. ఒక్క అంగుళం ట్యాంక్ ఎ÷-లాన్ కూడా ఆక్రమణకు గురికాలేదన్నారు.. ప్రైవేట్ స్థలంలో నిర్మించిన భవనమిదని.. కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై స్టే కూడా మంజూరు చేసినట్లు నాగార్జున తెలిపారు. తాజాగా ఇప్పుడు మరోసారి నాగ్ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు కసిరెడ్డి భాస్కరరెడ్డి. మరి దీని పై నాగార్జున ఎలా స్పందిస్తారో చూడలి. మరోవైపు మంత్రి కొండా సురేఖ సమంత, అక్కినేని ఫ్యామిలీ పై కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే. దాంతో కొండా సురేఖ పై నాగ్ లీగల్ యాక్షన్ కు సిద్ధమయ్యారు.

# యూట్యూబర్ హర్షసాయి కేసు మరో మలుపు

## పోలీసులు లుక్‌అవుట్ నోటీసులు జారీ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** యూట్యూబర్ హర్షసాయి కేసు మరో మలుపు తిరిగింది. అతడిపై నార్సింగ్ పోలీసులు లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. యూట్యూబర్ హర్షసాయి కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. హర్షసాయిపై గత నెలలో అత్యాచారం కేసు నమోదైంది. తనపై అత్యాచారం చేశాడని, నగ్నచిత్రాలు సేకరించి బ్లాక్‌మెయిల్ చేశాడని ఓ సినీ నటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న హర్షసాయి కోసం పోలీసులు గాలిస్తున్నారు. హర్షసాయిపై గత నెలలో అత్యాచారం కేసు నమోదైన సంగతి తెలిసిందే. తనపై అత్యాచారం చేశాడని, నగ్న వీడియోలు, ఫొటోలు చూపించి బ్లాక్ మెయిల్ చేస్తునన్నాడంటూ ఓ సినీ నటి నార్సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె హర్షసాయి తండ్రి రాధాకృష్ణపైనా ఫిర్యాదు చేసిన విషయం విదితమే.మరోవైపు తనపై అత్యాచారం కేసు నమోదైన దగ్గర నుంచి చిక్కడు దొరకడు తరహాలో యూట్యూబర్ హర్షసాయి పోలీసులతో దాగుడు మూతలు ఆడుతున్నాడు. అత్యాచారం కేసు నమోదయినప్పటి నుంచి అజ్ఞాతంలోకి వెళ్లాడు.అతని జాడ కోసం నార్సింగి పోలీసులు స్పెషల్ టీమ్స్‌ను రంగంలోకి దిగారు. హర్షసాయి విదేశాలకు పారిపోయే అవకాశం వుందని బాధితురాలు పోలీసులకు మరో ఫిర్యాదు చేశారు. ఇక హర్షసాయి బాధితుల నుంచి కూడా కంప్లయింట్స్ వెల్లువెత్తుతున్నాయి. తాజాగా హర్షసాయి హెల్పింగ్ టీమ్ పేరిట తనను మోసం చేశాడంటూ ఓ బాధితుడు పోలీసులను ఆశ్రయించారు.

# రాజేంద్రప్రసాద్ ఇంట్ తీవ్ర విషాదం

## గుండెపోటుతో కన్నకూతురు మృతి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సీనియర్ హీరో, విలక్షణ నటుడు రాజేంద్రప్రసాద్ ఇంట్లో విషాదం చోటు చేసుకుంది. రాజేంద్ర ప్రసాద్ కూతురు గాయత్రి గుండెపోటుతో కన్నుమూశారు. కార్డియాక్‌అరెస్ట్ కావడంతో శుక్రవారం హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మరణించారు. కన్నా కూతురు మరణంతో రాజేంద్ర ప్రసాద్ కుటుంబం విషాదంలో మునిగిపోయింది. నటుడిగా ఉన్నత స్థానానికి ఎదిగారు. క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా కెరీర్ మొదలు పెట్టి ఆ తర్వాత హీరోగా మారి మెప్పించారు. ఎన్నో అద్భుతమైన సినిమాలను తెలుగు ప్రేక్షకులకు అందించారు. రాజేంద్ర ప్రసాద్ ముక్కుసూటి మనిషి. ఏదైనా మొహం మీదే చెప్పేయడం ఆయన నైజం.. రాజేంద్ర ప్రసాద్ పరసనల్ లైఫ్ గురించి ఎక్కువ మందికి తెలియదు. ఆయన కుటుంబం నుంచి ఎవ్వరూ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టలేదు. అయితే ఆయన కూతురి గురించి గతంలో మాట్లాడుతూ రాజేంద్రప్రసాద్ ఎమోషనల్ అయ్యారు. సోషల్ మీడియాలో ఆ వీడియో వైరల్ గా మారింది. ఒక ప్రీరిలీజ్ ఈవెంట్ వేదికగా ఆయన తన కూతురి గురించి మాట్లాడారు. గతంలో బేవార్స్ అనే సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. ఆ సినిమాలో సుద్దాల అశోక్ తేజ అమ్మపై ఒక పాట రాశారు. దాని గురించి వివరిస్తూ.. అమ్మలేని వాడు కూతురిలో అమ్మను చూసుకుంటాడు.. నా పదేళ్ల వయసులో మా అమ్మ గారు చనిపోయారు. నేను కూడా నా కూతురిలో అమ్మను చూసుకున్నా.. కానీ ఇప్పుడు నాకు నా కూతురికి మాటలు లేవు.. ఆమె ప్రేమించిన వాడితో వెళ్లిపోయింది. ఈ సినిమాలో అమ్మ పాటను తన కూతురిని ఇంటికి పిలిపించి నాలుగుసార్లు వినిపించాను అని అన్నారు. ఇప్పుడు ఆమె అనారోగ్యంతో కన్నుమూయడంతో రాజేంద్ర ప్రసాద్ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

# రుణమాఫీ ఎగ్గొట్టి, మూసీలో మురికి రాజకీయాలు

## బ్లీచింగ్ పౌడర్ కొనడానికి డబ్బుల్లేని పరిస్థితులు

## ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్.. రైతు రుణ మాఫీ ఎగ్గొట్టి, మూసీలో మురికి రాజకీయాలు చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రైతు రుణమాఫీ పేరుతో అధికారంలోకి వచ్చి ఆ పార్టీ మోసం చేసిందన్నారు. రైతు బంధు ఎగ్గొట్టి, మూసి పేదల ఉసురు పోసుకుంటున్న దుర్మార్గుడు ఎవరు?.. మహిళలకు వంద రోజుల్లోనే నెలకు రూ.2,500 ఇస్తా అని చెప్పి తప్పించుకు తిరుగుతున్న మోసగాడు ఎవరు?.. అవ్వ, తాతలకు నెలకు రూ.4 వేలు ఇస్తా అని చెప్పి ఎగ్గొట్టిన నయవంచకుడు ఎవరు?.. ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తా అని మాట తప్పిన దగావీరుడు ఎవరు? .. మూసీ సుందరీకరణ పేరుతో రూ.లక్ష 50 వేల కోట్ల లూటిఫికేషన్‌కు తెరతీసిన ఘనుడు ఎవరు? అంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. బతుకమ్మ పండుగ వేళ గ్రామాల్లో చెరువు వద్ద లైట్లు పెట్టడానికి, పరిశుభ్రత కోసం బ్లీచింగ్ పౌడర్ కొనడానికి డబ్బుల్లేని పరిస్థితులు వచ్చాయని కేటీఆర్ అన్నారు. బతుకమ్మ అంటే గిట్టదా..పట్టదా ఈ ముఖ్యమంత్రికి? ఆడబిడ్డల వేడుకకు ఏర్పాట్లు చేయడానికి మనసురాట్లేదా? పండుగపూట కూడా పల్లెలను పరిశుభ్రంగా ఉంచలేరా? చెత్తా చెదారం మధ్య మురికి కంపులో మన అక్కా చెల్లెళ్లు బతుకమ్మ ఆడుకోవాల్నా? పంచాయతీల్లో బ్లీచింగ్ పౌడర్ కొనడానికి.. చెరువు కట్టమీద లైట్లు పెట్టడానికి పైసల్లేని పరిస్థితులు దాపురించాయి. రాష్ట్ర పండుగను ఘనంగా నిర్వహించు కునేందుకు నిధుల్లేని దౌర్భాగ్యం ఎందుకొచ్చింది..? తెలంగాణ అస్తిత్వ సంబురంపై ఎందుకింత నిర్లక్ష్యం..? ప్రకృతిని పూజించే విశిష్ట పండుగను.. స్వచ్ఛమైన పరిసరాల్లో జరుపుకునే భాగ్యం కూడా లేదా మహిళలకు? బతుకమ్మ చీరలను ఇవ్వలేదు. ఇప్పుడు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా చేసుకోవాల్సిన అవసరం లేదని చెబుతున్నారా..?' అని కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

# హైడ్రా ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ ఏజెన్సీ(హైడ్రా)కు విస్తృత అధికారాలు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఈ మేరకు శనివారం రాజ్‌భవన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఇకపై హైడ్రా చేపట్టబోయే అన్ని కార్యకలాపాలకు చట్టబద్ధత లభించింది. ఈ చట్టాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు తెలుస్తోంది.జీహెచ్ఎంసీ చట్టంలో కొత్తగా 374(బీ) సెక్షన్‌ను చేర్చుతూ ఆర్డినెన్స్ జారీ అయింది. జలాశయాలు, రోడ్లు, పార్కులు, ఇతర ఆస్తులు కాపాడే బాధ్యత అప్పగించారు. అధికారి లేదా ఏజెన్సీకి అప్పగించే అధికారం ప్రభుత్వానికి కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ అయింది.

# కొంప ముంచిన ఆన్‌లైన్ బెట్టింగ్

## కుటుంబం మొత్తం ఆత్మహత్య

**నిజామాబాద్,(క్రైమ్ మిర్రర్):** ఆన్‌లైన్ బెట్టింగ్.. ఓ రైతు కుటుంబాన్ని నిండా ముంచింది. చివరకు పొలం అమ్ముకోవాల్సి వచ్చింది. అప్పులపాలై ఆ కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. ఈ విషాదకర ఘటన నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. బోధన్ నియోజకవర్గం ఎడపల్లి మండలం వడ్డేపల్లికి చెందిన హరీశ్.. రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి. అయితే ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడ్డ హరీశ్.. దాదాపు రూ. 20 లక్షలు పోగొట్టుకున్నాడు. దీంతో కుటుంబాన్ని పోషించేందుకు అప్పులు చేయాల్సి వచ్చింది. అప్పులు కూడా అధికం అవడంతో.. ఉన్న పొలాన్ని కూడా అమ్మేశాడు. అయినప్పటికీ ఆర్థిక ఇబ్బందులు హరీశ్‌ను వెంటాడుతూనే ఉన్నాయి. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన హరీశ్.. తన తల్లిదండ్రులకు ఉరేసి తాను ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లిదండ్రులను సురేశ్, హేమలతగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేప్టటారు.

# బిజెపి, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే

## మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల పాలన విజయవంతంగా సాగిందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఆర్థిక ఇబ్బందులు అధిగమించి హామీలు నెరవేస్తున్నామన్నారు. 'రైతుల పేరుతో మొన్న భాజపా.. నేడు భారాస ఆందోళనకు దిగాయి. ఆ రెండు పార్టీలు ఒకటే.. అందుకే ఒకరి తర్వాత ఒకరు ఆందోళన చేశారు. వరద నష్టం రూ.10వేల కోట్లు జరిగితే.. కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది కేవలం రూ.400 కోట్లు. మంత్రి కొండా సురేఖ విషయంలో సంయమనం పాటించాల్సి ఉంది. ఆమె వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నాక సినిమా వాళ్లు స్పందించడం సరికాదు. వ్యాఖ్యలను మంత్రి వెనక్కి తీసుకున్నాక సమస్య ముగిసినట్టే. బలహీనవర్గాల మహిళా మంత్రి ఒంటరి కాదు' అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

# సచివాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను శనివారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనుసూయ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ ఉత్సవాల లో సచివాలయంలోని ఉన్నతాధికారుల నుండి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు.

# కన్వీనర్ కోటా సీట్లకు వెబ్‌ఆప్షన్లు ప్రారంభం..

## అక్టోబరు 6 వరకు అవకాశం

## కాళోజీ ఆరోగ్య యూనివర్సిటీ ప్రకటన జారీ

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోటా సీట్ల కోసం రెండో రౌండ్ కౌన్సెలింగ్ ప్రారంభమైంది. ఈ రౌండ్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు రెండో రౌండ్‌లో వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పిస్తున్నట్లు కాళోజీ ఆరోగ్య యూనివర్సిటీ ప్రకటన జారీ చేసింది. అక్టోబరు 4 మధ్యాహ్నం నుంచి 6వ తేదీ మధ్యాహ్నం 1 గంటలోపు వెబ్‌ఆప్షన్లు ఇచ్చుకోవచ్చని ప్రకటనలో తెలిపింది. ఇక కన్వీనర్ కోటా కింద మొదటి రౌండ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు అక్టోబరు 4వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటలోపు కేటాయించిన మెడికల్ కాలేజీలో చేరాల్సి ఉంటుందని యూవర్సిటీ పేర్కొంది. మరోవైపు మేనేజ్‌మెంట్ కోటా కింద మొదటి దశ కౌన్సెలింగ్‌లో ఎంబీబీఎస్ సీట్లను దక్కించుకున్న విద్యార్థుల వివరాలను కూడా కాళోజీ ఆరోగ్య యూనివర్సిటీ గురువారం ప్రకటించింది. కాలేజీల వారీగా అడ్మిషన్లు పొందిన విద్యార్థుల వివరాలను వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి ఆర్మీ కేటగిరీ కన్వీనర్ కోటా సీట్ల ప్రాధాన్య క్రమాన్ని సైనిక్ వెల్ఫేర్ బోర్డు ప్రకటించింది. దరఖాస్తు చేసుకున్న వారిలో 447 మంది అర్హత సాధించారు. 31 మందికి సరైన పత్రాలు లేవని వెల్లడించింది. మొత్తంగా 478 మంది అభ్యర్థుల ప్రాధాన్య క్రమాన్ని విజయవాడ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య యూనివర్సిటీకి అందించింది. ఈ మేరకు హెల్త్ వర్సిటీ తాజా ప్రకటన విడుదల చేసింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) బ్యాంకుల్లో 1511 పోస్టులకు ఆన్‌లైన్ దరఖాస్తు గడువు పెరిగింది. గతంలో ఇచ్చిన ప్రకటన మేరకు అక్టోబర్ 4వ తేదీతో తుది గడువు ముగియనుంది. తాజా ప్రకటనతో ఆన్‌లైన్ దరఖాస్తులకు అక్టోబర్ 14వ తేదీ వరకు అవకాశం ఇస్తున్నట్లు ఎస్‌బీఐ ప్రకటించింది. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది.

## ఎడిటోరియల్



# సామాన్యులకు ధరాఘాతం

## ధరలదాడిపై కిమ్మనని పాలకులు

అడ్డూ అదుపు లేకుండా పెరుగుతన్న నిత్యావసరాల ధరలు సామాన్య,మధ్య తరగతి ప్రజలకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. బియ్యం ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. ఉప్పు, పప్పు, నూనె, పెట్రోల్.. ఇలా అన్నింటి ధరలు అందనంతగా పెరిగిపోతున్నాయి. వీటికి తోడు మందుల ధరలు కూడా సైలెంట్‌గా పెంచేశారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ధరలు దాడి చేస్తున్నాయి. పెట్రో ధరలతో అన్నిరకాల వస్తువుల ధరలు దాదాపు రెండింతలు అయ్యాయి. చాయ్ సింగిల్ కనీసం 15 రూపాయలుగా అమ్ముతున్నారు. మూడేళ్లలో నెలసరి ఇంటి ఖర్చులు ఏకంగా 5 వేలు దాటేశాయి. ఈ ధరాఘాతంతో బతకలేక సామాన్యులు బెంబేలెత్తి పోతున్నారు. ఈ ధరలకు తోడు కరెంటు బిల్లులు, పెట్రోల్ బాదుడు కూడా అదనంగా వచ్చి చేరింది. మరింత అదనంగా జిఎస్టీ వాయిస్తోంది. ప్రభుత్వాలు ధరలను అరికట్టే చర్యలకు పూనుకోవడం లేదు. ధరలు పెరగడం సహజం అన్న ధోరణిలో ఉన్నారు. తమకు అందుబాటులో ఉన్న పెట్రోల్, గ్యాస్, విద్యుత్ తదితర వస్తువులపై వడ్డింపులు వేస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో ధరలపై గట్టిగా మాట్లాడడం లేదు. దీనికితోడు జిఎస్టీ వడ్డింపులు శరాఘతంగా మారాయి. సామాన్యులు బతకడం దుర్లభంగా మారింది. ధరల పెరుగుదలను తలచుకుంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. ఇంటి ఖర్చు సగటున నెలకు రూ.5వేలకు పైగా పెరిగింది. ప్రతి ఒక్కరిపైనా ఏటా 5 నుంచి 10 శాతం పెంపుతో అదనపు భారం తప్పదు. పంటలు దెబ్బతిని గ్రామాల్లో ఉపాధి కరవైంది. అటు పనుల్లేక, ఇటు ఖర్చులు పెరిగి ఇబ్బందులు పడుతున్నారు. కందిపప్పు, మినపప్పు, పెసరపప్పుల ధరల్లో పెరుగుదల అధికంగా ఉంది. కరోనా సమయంలో ధరలు భారీగానే పెరిగినా తర్వాత కాస్త నెమ్మదించాయి. కొంతకాలంగా నిలకడగా సాగుతున్నాయి. గతంలో 3 నెలలకు రూ.333 ఉండే రీఛార్జ్.. ఇప్పుడు రూ.666కు చేరింది. దీనికి తోడు వై-ఫై రూపంలో నెలకు రూ.500 వరకు అదనపు భారం తప్పట్లేదు. కేబుల్ టీవీ ఖర్చు రూ.250 వరకు అదనం. ఒక్కో ఓటీటీ ఛానెల్‌కు సగటున రూ.500 చొప్పున నాలుగు తీసుకున్నా.. రూ.2 వేలు. అంటే నెలకు రూ.166 చొప్పున ఖర్చవుతుంది. ఒక్కో కుటుంబంపైనా మొబైల్, కేబుల్ బిల్లుల రూపంలోనే నెలకు రూ.600 వరకు అవుతోంది. వై-ఫై, ఓటీటీ తీసుకున్న కుటుంబాలకు నెలకు రూ.1,000 చొప్పున తప్పట్లేదు. 2019 మధ్యలో వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.600 వరకు ఉంది. ప్రస్తుతం సిలిండర్ ధర రూ.1150అయింది. అప్పటితో పోలిస్తే రాయితీ కూడా తగ్గిపోయింది. రూ.15 చొప్పునే నామమాత్రంగా ఇస్తున్నారు. నెలకు ఒక సిలిండర్ లెక్కన చూస్తే.. ఒక్కో కుటుంబంపై రూ.372 చొప్పున భారం పడుతోంది. ఇక పెట్రోల్, డీజిల్ ధరల గురించైతే చెప్పనక్కర్లేదు. చిరు వ్యాపారులు, ప్రైవేట్ ఉద్యోగులకు ద్విచక్రవాహనం భారమైపోయింది. నెలకు సగటున 25 లీటర్ల పెట్రోల్ లెక్కన చూసినా రూ.1,100 వరకు ఖర్చు పెరిగింది. 2019లో రూ.75లోపు ఉన్న పెట్రోల్ ధర.. ప్రస్తుతం రూ.121 వరకు చేరింది. లీటరుకు రూ.45కు పైగానే పెరిగింది. ఇంజిన్ ఆయిల్ ధర రూ.300 నుంచి రూ.500కు చేరింది. ఇప్పుడు రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో మరింత ఎగిశాయి. బ్రాండెడ్ టీపొడి ధర గతంలో కిలో రూ.540 ఉండేది. ప్రస్తుతం రూ.780 చొప్పున విక్రయిస్తున్నారు. అల్లం, యాలకులు, తులసి, అశ్వగంధ వంటి ఉత్పత్తులతో తయారయ్యే ఒక సంస్థ టీ పొడి.. 2019లో రూ.380 ఉండేది. ప్రస్తుతం రూ.800కు పైనే చేరింది. లీటర్ పాల ధర గతంలో రూ.55 నుంచి రూ.58 మధ్య ఉండేది. ఇప్పుడు సగటున రూ.64 నుంచి రూ.68 వరకు ఉంది. నెలకు 30 లీటర్లకు రూ.300 అదనంగా ఖర్చవుతోంది. సబ్బులు, డిటర్జెంట్ ఉత్పత్తుల ధరలూ.. 30 శాతం వరకు పెరిగినట్లు అంచనా. వీటికి తోడు ఇంట్లో వాడే ఒంటి సబ్బులు,ఫేస్‌క్రీమ్, షాంపూ ధరలూ రెట్టింపయ్యాయి. పాత్రలు కడిగే సబ్బు ధర మూడేళ్ల కిందట రూ.45 ఉంటే ఇప్పుడు అది 51 శాతం పెరిగి.. రూ.68కి చేరింది. టూత్‌పేస్ట్ ధర 2019లో రూ.79 ఉంటే.. ఇప్పుడు రూ.96 రూపాయలకు పైగానే ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని రకాల వస్తువులపైనా ధరలు పెరిగాయి. ఉల్లిపాయల ధరలు 25కిలో దగగ్గర స్థిరంగా ఉన్నాయి. అయితే ఈ ధరలపై పాలకులు పట్టించుకోవడం లేదు. వ్యాపారులు ఏ వస్తువు రేటు ఎందుకు పెంచుతున్నారో ఎవరికీ తెలియడం లేదు.

**ప్రస్తుతం దేశవ్యాప్తంగా నాగార్జున కుటుంబం, సమంతలపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. నెటిజన్ల నుంచి ప్రముఖ నటీనటులంతా కొండా సురేఖ పై ఫైర్ అవుతున్నారు. ఇక ఇండస్ట్రీ వర్గాలు అయితే అనవసరంగా రాజకీయాల్లోకి ఎందుకు సినీ నటులను లాగుతున్నారు అంటూ భగ్గుమంటున్నాయి.**

రాజకీయ లబ్ది కోసం ఎలాంటి సంబంధం లేని సినిమా వాళ్ల గురించి ప్రస్తావించి, వాళ్ళ పరువు ప్రతిష్టలను దిగజార్చడం కరెక్ట్ కాదనీ, తమ జోలికి వస్తే ఊరుకునేది లేదంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇస్తున్నారు. అక్కినేని ఫ్యామిలీ పై ఆమె చేసిన అసభ్యకర వ్యాఖ్యలను ఖండిస్తూ సినీ సెలబ్రిటీలందరూ ట్వీట్స్ చేస్తుండగా, నాగార్జున మంత్రి సురేఖపై పరువు నష్టం దావా వేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా ఈ కేసులో నాగార్జునకు చుక్కెదురయింది. నాగార్జున వేసిన పిటిషన్ వాయిదా పడినట్టుగా తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో అలవాటు చేసి వాడుకుంటున్నారని కేటీఆర్‌పై విమర్శలు చేశారు. అయితే.. ఇదే క్రమంలో సమంతపై చేసిన వ్యాఖ్యలు సినీ ఇండస్ట్రీని మొత్తం ఆలోచనలో పడేశాయి. దాంతో ముందుగా మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై ఇబ్బందులు పెట్టొద్దని అన్నారు. ఇక.. ఇప్పటికే హైడ్రా రగడతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇమేజీ కాస్త డ్యామేజీ అయింది. హైడ్రా వల్ల పేదలకు ఎవరికీ నష్టం లేదని ప్రభుత్వం చెప్పినప్పటికీ చాలా వరకు విమర్శలు



# సురేఖ వ్యాఖ్యలు కాంగ్రెస్ ని ఇరకాటంలో పడేశాయా?

మరోసారి రాజకీయాలు చర్చకు దారితీశాయి. ఎప్పుడూ లేని విధంగా ఈసారి రాజకీయ పార్టీలు, సినీ ఇండస్ట్రీ మధ్య యుద్ధం కొనసాగుతోంది. దీనంతటికి నిన్న మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలే. ఆమె చేసిన సంచలన వ్యాఖ్యలతో ఇప్పుడు సినీ ఇండస్ట్రీ నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేక వినిపిస్తోంది. నాగచైతన్య-సమంత విడాకుల గురించి తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి. కేటీఆర్‌ను విమర్శించే క్రమంలో సురేఖ హీరోయిన్ సమంతపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నాగచైతన్య-సమంత విడిపోవడానికి కేటీఆరే కారణమంటూ మాట్లాడారు. హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేసి వారికి డ్రగ్స్ అలవాటు చేసి వాడుకుంటున్నారని కేటీఆర్‌పై విమర్శలు చేశారు. అయితే.. ఇదే క్రమంలో సమంతపై చేసిన వ్యాఖ్యలు సినీ ఇండస్ట్రీని మొత్తం ఆలోచనలో పడేశాయి. నాగచైతన్య-సమంత విడాకుల గురించి తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి. కేటీఆర్‌ను విమర్శించే క్రమంలో సురేఖ హీరోయిన్ సమంతపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నాగచైతన్య-సమంత విడిపోవడానికి కేటీఆరే కారణమంటూ మాట్లాడారు. హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేసి వారికి డ్రగ్స్ సినీనటుడు నాగార్జున స్పందించారు. మీ పార్టీల వ్యక్తిగత అంశాల్లోకి, రాజకీయాల్లోకి తమను లాగొద్దని కోరారు. అలాగే.. తనపై చేసిన విమర్శలకు సమంత కూడా రియాక్ట్ అయ్యారు. తన విడాకుల అంశంలో ఎలాంటి రాజకీయ కోణం లేదని చెప్పారు. వ్యక్తిగత కారణాల వల్లనే తాను విడాకులు తీసుకోవాల్సి వచ్చిందని, ఇద్దరం ఒప్పుకునే తాము విడాకులు పొందామని అన్నారు. అనంతరం నాగ చైతన్య కూడా సురేఖ వ్యాఖ్యలపై స్పందించారు. అయితే.. ఆయన సొంతంగా మెస్సేజ్ ఏం చేయనప్పటికీ.. నాగార్జున చేసిన మెస్సేజ్‌నే రీ ట్వీట్ చేశారు. ఇక.. నాగార్జున అమల కూడా చాలా సీరియస్ అయ్యారు. మంత్రిని మనిషివా.. పశువువా అనే కోణంలో సంభోదించారు. ఇలా.. ఒక్కొక్కరిగా నిన్నటి నుంచి కొండా సురేఖ వ్యాఖ్యలపై సినీ ఇండస్ట్రీ నుంచి హీరోలు, నిర్మాతలు, ఇతర పెద్దలు స్పందిస్తూనే ఉన్నారు. చిరంజీవి, నాని కూడా సురేఖ వ్యాఖ్యలను తప్పుపట్టారు. ఇప్పుడు సురేఖ మాట్లాడిన తీరును విమర్శిస్తూ సినీ ఇండస్ట్రీ మొత్తం ఏకమైంది. 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు సైతం తనదైన స్టైల్‌లో స్పందించి వార్నింగ్ ఇచ్చారు. ప్రజలకు వినోదాన్ని పంచేందుకు కష్టపడుతున్న తమను రాజకీయాల్లోకి లాగి ఆగలేదు. ముఖ్యంగా మూసీ నిర్వాసితుల నుంచి ఆ నిరసన మరింత ఎక్కువగా కనిపించింది. చివరకు పార్టీలను ఆశ్రయించి.. వారి మద్దతు కోరాల్సిన పరిస్థితి వచ్చింది. దాంతో గత మూడు రోజులుగా రాష్ట్రంలో హైడ్రా చుట్టే రాజకీయాలు తిరుగుతున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ నేతలు పోటాపోటీగా మూసీ నిర్వాసితులను కలుస్తూ ప్రభుత్వం దుమ్మెత్తిపోస్తున్నారు. నిన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సైతం బస్తీల్లో పర్యటించి వారికి భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ తరఫున మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. వారికి అండగా ఉంటామని చెప్పారు. హైడ్రా వివాదం ఇలా కొనసాగుతుండగానే కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీని మరింత ఇరకాటంలో పడేశాయి. ఆమె చేసిన వ్యాఖ్యలను ఇప్పటికే రాజకీయ పార్టీలు, సినీ ఇండస్ట్రీ పెద్దలు ఖండించగా.. తాజాగా ఆమెను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్న డిమాండ్ వినిపిస్తోంది. మరి ఈ క్రమంలో ప్రభుత్వం, పార్టీ పెద్దలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి. అయితే సమంతా-చై ఎందుకు విడాకులు తీసుకున్నారో నీకు చెప్పాలా ? అంటూ అక్కినేని ఫ్యాన్స్ ఫైర్ అవుతున్నారు. మరి ఈ వివాదం ఎక్కడికి దారి తీస్తుందో చూడాలి.

(ఆధ్యాత్మిక చింతన)

## పోషకాలు మిన్నగా ఉన్న నల్లవరి రకం

మన జీవన విధానంలో మార్పులు వచ్చినట్టే.. ఇప్పుడు సాగులోనూ 'కాలా'నుగుణంగా వచ్చిన ఛేంజ్ ఇది! కాలాబాత్ అనే పిలిచే ఈ వరిని వల్లాపురంలో ఓ ఔత్సాహిక రైతు సాగు చేస్తున్నాడు. వైరా మండలం వల్లపురానికి చెందిన తుమ్మల రాణాప్రతాప్ బ్లాక్ రైస్ సేద్యం చేపట్టారు. బ్లాక్ రైస్‌ను పూర్వ కాలంలో చక్రవర్తులు, వారి కుటుంబ సభ్యులు తినేందుకే ఉపయోగించే వారని ప్రతీతి. అందుకే వీటికి చక్రవర్తుల బియ్యం అనే పేరు వచ్చింది. సాధారణ వరి కంటే బ్లాక్ రైస్ రకానికి చెందిన వరి ఎకరానికి పది నుంచి పదిహేను బస్తాలు మాత్రమే దిగుబడి వస్తుంది. నల్లబియ్యంలో కాలాబట్టి/ మణిపూర్ బ్లాక్/ సుగంధభరితం/ రత్నచోడి/ నవారా నారాయణ కామిటి వంటి రకాలున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీపీటీ 5,204 రకం వరినే రైతులు ఎక్కువగా సాగు చేస్తుంటారు. బీపీటీ సాంబలో గ్లైసిమిక్ ఇండెక్స్ జీఐ వాల్యూ. 51.42 నుంచి 56.5 శాతం రకా న్ని బట్టి ఉంది. ఈ గ్లైసిమిక్ ఇండెక్స్ ఎక్కువ ఉన్న బియ్యం తరచూ తీసుకోవడం వల్ల ఒంట్లో చక్కెర నిల్వలు పెరిగి మధుమేహానికి దారి తీస్తుంది. దీనికి తోడు పని వత్తిడి, వ్యాయామం లేకపోవడం అనేక జబ్బులు వస్తాయి.నల్లబియ్యం వల్ల ఉపయోగాలేంటంటే..వీటిలో యాంటి ఆక్సిడెంట్లు ఎక్కువ. సూక్ష్మ పోషకాలు చాలా ఎక్కువ. చక్కెర తక్కువ మాత్రమే. పీచు పదార్థాలు, యాంటి సయానిక్ యాక్సిడెంట్‌లు ఎక్కువ. విటమిన్ ఈ పుష్కలంగా లభిస్తుంది. మధుమేహాన్ని తగ్గించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. టైపు-2 షుగర్ ఉన్న వారికి రక్తంలో ఉన్న చక్కెర శాతాన్ని తగ్గిస్తాయి. క్యాన్సర్‌తో పోరాడతాయి. రక్తనాళాలను శుభ్రపరిచి ఆరోగ్యంగా ఉంచుతుంది. ఒంట్లో కొవ్వు పెరగకుండా చూస్తాయి. శరీరంలో పెరిగే అల్జిమర్స్‌ను అడ్డుకుంటాయి. కాలేయ వ్యాధులు, ఫ్యాట్‌లివర్‌ను తగ్గిస్తాయి. బ్లాక్ రైస్ కంటి ఆరోగ్యానికి కూడా దోహదపడతాయి. దీనిలో ఉండే లాటిన్ జీయా క్సిబిన్ హానికరమైన బ్లూలైట్ తరంగాలను కంటిలోపలే అడ్డుకొని కంటి రెటినాను ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటిలో ఏర్పడే శుక్లాలను అరికడతాయి.బ్లాక్ రైస్(వరి రకాలు):తుమ్మల రాణాప్రతాప్ వల్లాపురంలోని ఒక ఎకరం విస్తీర్ణంలో ఎస్56, ఎస్58, రక్తశాలి, కృష్ణ వ్రీహి రకాలను సాగు చేస్తున్నారు. గత ఏడాది రాణాప్రతాప్ ఎకరంలో ఈ నాలుగురకాల వంగడా లను సాగు చేసి 15 క్వింటాళ్ల దిగుబడి సాధించారు. కిలో రూ.200 చొప్పున బ్లాక్ రైస్ విత్తనాలు కొనుగోలు చేసి వెదజల్లే పద్ధతి లో సాగు చేశానని, దిగుబడి ఆశాజనకంగా ఉందని వివరించారు.

# కులరహిత సమాజం మన లక్ష్యం కావాలి !

కులరహిత సమాజం కావాలని అందరూ కోరుకుంటున్నారు. కానీ వారే మళ్లీ కులాల కుంపట్లు పెడుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో కులగణన ప్రధాన అంశంగా మారింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణన చేపడతామని హామీ ఇచ్చింది. ఇది ఓ రకంగా కాంగ్రెస్‌కు ఇండియా కూటమికి కలసి వచ్చింది. అందుకే కూటమి సీట్లు పెరిగాయి. బిజెపి సీట్లు తగ్గాయి. దేశంలో రాజకీయ పార్టీలు కులాలను ఎగదోస్తూ పబ్బం గడుపుకుంటున్నాయి. నిజానికి ఆర్థిక సర్వే జరగాలి. ఏకులంలో ఎంతమంది అన్నది కాకుండా కేవలం ఆర్థిక పరిస్థితులను మదింపు చేసి కుటుంబాల సంఖ్యను లెక్క తీస్తే వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు అమలయ్యేలా చేయాలి. ఆర్థికంగా కుంగిపోతున్న వారిని కులాలుగా కాకుండా దారిద్య్ర రేఖకు దిగువన ఉన్నవారిగా చూడాలి. కానీ రాజకీయ పార్టీలు ఓట్ల కోసం ఇలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. ప్రజలు కూడా కులాలు ఉండాలనే కోరుకుంటున్నారని, మొన్నటి ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయి. యూపిలో ఫలితాలే ఇందుకు నిదర్శనం. ముసాయిదా చట్టాన్ని రూపొందించాలి. ప్రపంచంలో అనుసరిస్తున్న విధానాలు పరిశీలించాలి. రాజకీయాలతో సంబంధం లేకుండా కఠినంగా ముందుకు సాగాలి. దొంగతనాలు, దోపిడీలు, పెళ్లిళ్లు, విడాకులు వంటి విషయాల్లో చట్టాలు మానవులందరికీ ఒకే రకంగా ఉండాలి. కులానికో, మతానికో పద్ధతి అంటూ ఉండరాదు. దీనిపై ప్రజల్లో కూడా చర్చ చేయించాలి. చర్చకు పెడితే ఇప్పటివరకు ఉన్న అనేక అపోహలు తొలగిపోతాయి. మోడీ సర్కార్ గత పది సంవత్సరాలుగా ఉమ్మడి పౌరస్మృతి గురించి చెబుతున్నా నేటికీ దానిని చట్టరూపంలోకి తీసుకురాలేదు. రాజ్యాంగబద్ధమైన నిర్ణయం ఇప్పటికీ తీసుకో లేదు. ఉమ్మడి పౌరస్మృతిని ముస్లింలు లేదా ఇతర మతం వారెవరైనా గుడ్డిగా వ్యతిరేకించాల్సిన అసవరం కూడా లేదు. మానవులుగా మన హక్కులకు భంగం కలగ కుండా చూడాలి. ఉమ్మడి పౌరస్మృతి అనగానే ముస్లింలను లక్ష్యంగా చేసుకున్నారని రాజకీయ పార్టీలు చేస్తున్న విమర్శలు లేదా ఆరోపణలను ప్రజలే తిప్పి కొట్టాలి. ఓటు బ్యాంక్ రాజకీయాలకు

అందుకే కులాలు, మతాలు ఉండవద్దంటున్న వారే ఉమ్మడి పౌరస్మృతి అనగానే ఉలిక్కిపడుతున్నారు. ఈ విషయంలో కమ్యూనిస్టులు ముందుంటారు. వారి తరవాత ముస్లిం ఓట్ల భయంతో కాంగ్రెస్ తదితర పార్టీలో జతకడతాయి. దేశంలో ఉమ్మడి పౌరస్మృతి అన్న పదం రాగానే ఈ పార్టీలకు వణుకు పుడుతుంది. దేశం ఏమైనా ఫర్వాలేదు. దేశంలో ఓట్లతో లబ్ది పొందడమే వారికి కావాలి. కులాలు వద్దంటారు. మతాలన్నీ సమానమంటారు. అందరిలో ప్రవహించేది ఒకే రక్తం అంటూ గొంతు చించుకుంటారు. చట్టం వద్దకు వచ్చే సరికి కులాలు మతాల ఆధారంగా చట్టాలు ఉండాలంటారు. బిసిలకు వేరు...ఎస్సీలకు వేరు..మైనార్టీలకు వేరు..ఇలా అనేక రకాల చట్టాలు ఉండాలని కోరుకుంటున్న రాజకీయ నేతలకు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా మార్పులు వస్తున్నాయి. ప్రజలంతా ఒక్కటే అన్న భావన పెరుగుతోంది. ప్రజలంతా ఒకే విధమైన చట్టానికి కట్టుబడి ఉండాల్సిందే. కులాలు, మతాల వారీగా చట్టాలను అమలు చేయడం కుదరదని గుర్తించాలి. ఒకేదేశం..ఒకే చట్టం నినాదం చట్టంగా మారితేనే..దేశంలో ఐక్యత సాధిస్తాం. ఇంతకాలం ఇలా నినదించిన బిజెపి ఇప్పుడు తన లక్ష్యానికి అనుగుణంగా దేశంలో కులరహిత సమాజం కోసం ముందుకు సాగాలి. నిజానికి కుల, మతాచారాలు వేరు. చట్టాలు వేరు. ఒకరి ఆచారాలను మరొకరు గౌరవించాల్సిందే. ఎవరి అంతర్గత ఆచారాలను కూడా విమర్శించడం లేదా తక్కువ చేయడం సరికాదు. దానికీ చట్టాలకి తేడా ఉంది. ఉమ్మడి పౌరస్మృతి అంటే ఎలా ఉంటుందో కేంద్ర ప్రభుత్వం ఒక పాల్పడుతున్న రాజకీయ పార్టీల తీరును ప్రతి ఒక్కరూ ఎండగట్టాల్సిందే. ఎందుకంటే ఇప్పటికే మతప్రాతిపదికన దేశం విచ్ఛిన్నం అయ్యింది. ఇంకా కులాలు,

ప్రాంతాలుగా, మతాలుగా దేశాన్ని విభజించాలన్న భావన నుంచి బయటపడాలి. ప్రజలంతా ఒక్కటిగా చట్టానికి లోబడే వ్యవహారాల్లో కులమతాలకు ప్రాధాన్యం ఉండరాదు. ఏ మతానికి చెందిన వారయినా ఇతర మతాల వారితో సఖ్యంగా ఉండాల్సిందే. పరస్పరం గౌరవించు కోవాల్సిందే. కులం,మతంపట్టింపులు లేనివారు కూడా దీనిని బలంగా నమ్ముతున్నారు. దళితులు, గిరిజనులకు రిజర్వేషన్లు వేరు. ఆర్థికంగా వెనకబడిన వారిని ఆదుకోవడం వేరు. ప్రజల ఆర్థిక స్థితిగతుల ఆధారంగా వారికి ప్రభుత్వ పథకాలు అందాల్సిందే. కులాల వారీగా పథకాలు అన్నది సరికాదు. ఆర్థిక వెనకబాటు కారణంగా ఏ కులమైనా..ఏ మతమైనా లబ్ది పొందాల్సిందే. ఉమ్మడి చట్టం లేకుంటే రానురాను ఇంకా కులాలు, మతాల వారిగా చట్టాలు కావాలని కోరేవారి డిమాండ్ పెరుగుతుంది. ఇది దేశ విచ్ఛిన్నానికి దారితీస్తుంది. మేం ఫలాన మతం లేదా కులాల వారం కనుక..మాకు ఇన్ని ఓట్లు ఉన్నాయి కనుక మాకు చట్టం వేరుగా ఉండాలన్న డిమాండ్ వచ్చినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. హిందూమతంలోనే కులాల వారీ భిన్న ఆచారాలు,భిన్న వ్యవహారాలు ఉన్నాయి. వీరిని వర్గాలుగా గుర్తించి ప్రత్యేక చట్టాలను రూపొందించలేదం. కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేస్తే అదేదో ముస్లింలకు సంబంధించిందని ఇప్పటికీ గోల చేస్తున్నారు. అక్కడి కొన్ని పార్టీలు ఇంకా 370 పునరుద్దరణ జరగాలని కోరుకుంటున్నాయి.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్ పల్లి మండలం పర్వేద గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న విద్యార్థులు శుక్రవారం రోజున పర్వేద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలుసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు.ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్





## అన్నపూర్ణాదేవిగా అమ్మవారి దర్శనం

**చిట్యాల, అక్టోబర్ 05 క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో 14వ శ్రీశ్రీశ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం రోజు అమ్మవారు భక్తులకు అన్నపూర్ణాదేవి రూపంలో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్థానిక నాయకులు బొబ్బలి శివ శంకర్ రెడ్డి శ్వేత దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ గుండెబోయిన సైదులు, సింగిల్ విండో డైరెక్టర్ జగన్ బిక్షం రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జమాన్ల శ్రీనివాస్ రెడ్డి,కోనేటి ఎల్లయ్య, జిట్ట బొందయ్య ఉత్సవ కమిటీ సభ్యులు కంభంపాటి సతీష్, తీగల శివ, బెల్లం నవీన్ కుమార్, చింతపల్లి ప్రవీణ్,గండూరి రామకృష్ణ,బోయ సురేష్, మాల ధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ జాయింట్ డైరెక్టర్ కి వినతిపత్రం అందజేసిన మల్లు ప్రసాద్



**భద్రాద్రి కొత్తగూడెం ( క్రైమ్ మిర్రర్ ):** ఎస్సీ కార్పొరేషన్ జాయింట్ డైరెక్టర్ ని తెలంగాణ మాల దాసరి కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లు ప్రసాద్ కలిశారు. ఎస్సీ కార్పొరేషన్ జాయింట్ డైరెక్టర్కి మాల దాసరి కుల సమస్యలు మరియు ప్రభుత్వ పరంగా వచ్చే పథకాలు, మాల దాసరి కులానికి చెందిన వారికి ఉపకులాల నేపథ్యంలో సమాన లబ్ధి చేకూరే విధంగా చేయాలని కోరారు. వినతిపత్రం అందించారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాల్లో భాగంగా ఇంటి లోన్, దళిత బంధు లాంటి పథకాలు తప్పనిసరిగా కేటాయించాలని తెలిపారు. మాల దాసరి కులానికి చెందినవారు నిరుపేదలు కుటుంబాలు వారని, ఎటువంటి వనరులు లేవని వారు అభివృద్ధికి తోడ్పడాలని మల్లు ప్రసాద్ కోరారు.



# తెలుగుదేశం అభివృద్దే లక్ష్యంగా పనిచేసిన వ్యక్తి కర్నాటి రామలింగం

### మాజీ జెడ్ పి టి సి కర్నాటి రామలింగం మృతి పార్టీకి తీరని లోటు

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండల మాజీ జెడ్ పి టి సి, మాజీ మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్నాటి రామలింగం ఇటీవలే మృతి చెందిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి లక్ష్మయ్య మాజీ జెడ్ పి టి సి రామలింగం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీలో రామలింగం లేకపోవడం పార్టీకి తీరని లోటు అని అన్నారు. ప్రజల్లో మమేకమై, పార్టీ అభివృద్దే లక్ష్యంగా, గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించుట లో తనదైన శైలిలో ఎక్కువగా కృషి చేసిన వ్యక్తి అని వారిని ఆదర్శంగా తీసుకొని రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ భువనగిరి పార్లమెంట్ కార్యదర్శి షరీఫ్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మొగుదాల పార్వతమ్మ, మండల కార్యదర్శులు పుప్పాల యాదగిరి, మంగి మహేష్, ఎరుగండ్లపల్లి మాజీ సర్పంచ్ సుగుణమ్మ, పాశం రఘుపతి, యాట వెంకటేష్, గోవిందా చారి, చిలు వేరు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి





**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** ప్రభుత్వం తక్షణమే రైతులకు అందుబాటులో పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం మండల కన్వీనర్ నేతల రాజు యాదవ్ శనివారం మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అకాల వర్షానికి పత్తి పూర్తిగా తడవడంతో రైతు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇట్టి విషయాన్ని వెంటనే ప్రభుత్వం గుర్తించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి తడిసిన పత్తిని మద్దతు ధర కల్పించి కొనుగోలు చేయాలని నేతల రాజు యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# గాయపడ్డ నాయకులను పరామర్శించిన కేఎల్ఆర్

### బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చిన కె ఎల్ ఆర్

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంఖాల్ గ్రామానికి చెందిన శివగళ్ల యాదయ్య, గంగారాం తండాకు చెందిన సీనియర్ నాయకులు పాండు నాయక్ లను మహేశ్వరం ఇంచార్జ్ కె ఎల్ ఆర్ పరామర్శించారు. ఇటీవల గాయపడ్డ వారిద్దరిని ఇళ్లకు వెళ్లి యోగక్షేమాలు తెలుసుకున్నారు కిచ్చెన్న. తాను అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు లక్ష్మారెడ్డి. కార్యకర్తలకు, నాయకులకు ఏదైనా జరిగితే ఎల్లవేళ్లల అండగా ఉంటానని కేఎల్ఆర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి,మురళీధర్ రెడ్డి, అందుగుల సత్యనారాయణ, పాండురంగారెడ్డి, రఘుపతి, రాజునాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఘనంగా గడ్డం వెంకటస్వామి జయంతి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మాజీ పార్లమెంటు సభ్యులు పేదలకు కార్మికులకు మెరుగైన జీవనసదుపాయాలను కల్పించడం కోసం విశేష కృషి చేసిన మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి 95వ జయంతి సందర్భంగా బడంగ్పేట్ కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఎంతో మంది పేదలకు అండగా ఉండి సేవలు అందించిన వెంకటస్వామి జయంతి కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషమని అన్నారు. దాదాపు కొన్ని దశాబ్దాలుగా లోక్ సభ సభ్యునిగా, రాష్ట్ర మంత్రిగా ఆయన చేసిన సేవలు ఎంతో మందికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కమిషనర్ జి.రఘు, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, డీఈఈ జ్యోతి రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బంగారి ప్రభాకర్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ దేవి ఆశీస్సులు అందుకున్న భక్తులు





**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండలం కేంద్రంలోని దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు శనివారం అంగడి బజార్ లోని మండపంలో, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారు అన్నపూర్ణాదేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిరుదోజు సుదర్శన చారి, సిరందాసు నరసింహ, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీకి బాలాపూర్ గణనాథుని లడ్డు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ప్రపంచ ప్రసిద్ధి గాంచిన బాలాపూర్ గణేష్ భగవానుని మహిమగల లడ్డూను ప్రధాని నరేంద్ర మోడీకి అందజేయడానికి లడ్డును కైవసం చేసుకున్న బిజెపిక రాష్ట్ర నేత మాజీ సింగల్ విండో చైర్మెన్ కొలన్ శంకర్ రెడ్డి తన మిత్రులతో ఢిల్లీకి బయలుదేరడం జరిగింది. ఈ సందర్భంగా కోలను శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ చారిత్రాత్మక బాలాపూర్ గణేష్ లడ్డూను ప్రధాని మోదీకి ఇవ్వడమే తన ధర్మమని, మోదీ దేశం కోసం దేశ ప్రజలకు చేస్తున్న అభివృద్ధికి దేవుడు ఆయనకు మరింత శక్తి సామర్థ్యాలు కల్పించాలని దేవుడితో వేడుకుంటూ మోడీకి లడ్డూను అందించడానికి ఢిల్లీ బయలుదేరుతున్నామని తెలిపారు.



## 3వ రోజు అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారు దర్శనం

క్రైమ్ మిర్రర్ ప్రతినిధి చౌటుప్పల్ : తంగడపల్లి లో దుర్గా దేవి శరన్నవరాత్రి ఊత్సవాలు ఏర్పాటు చేసారు 3వ రోజు అన్నపూర్ణ దేవి అవతారం లో అమ్మవారు దర్శనం ఇచ్చారు. తంగడపల్లి గ్రామ ప్రజలకు మంచి జరగాలని అమ్మవారికి ప్రతేకమైన పూజలు చేసారు, విజయదశమికి ముందు నవరాత్రుల్లో తొమ్మిది రోజుల్లో అమ్మవారిని తొమ్మిది రూపాల్లో పూజిస్తాం. ప్రతి అవతారానికీ ఒక అర్థం ఉంది. ప్రతిదేవి పూజ వెనుక ఆధ్యాత్మిక విశిష్టత ఉంది. స్వస్తి శ్రీ క్రోధినామ సంవత్సర ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి మూడో తేదీన గురువారం నుంచి 12వ తేదీ శనివారం విజయదశమి వరకు వైభవంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం మండపాలను ఏర్పాటు చేసి, ఆలయాలను రంగు రంగుల విద్యుద్దీపాలతో నిర్వాహకులు అలంకరించారు.

## పెద్దమ్మ తల్లి సేవలో అందెల శ్రీరాములు యాదవ్

హిందూ దైవ కార్యాలలో ప్రతి ఒక్కరం పాల్గొని ఐక్యం కావాలి౹ శ్రీరాములు అందెల

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలనిఅందెల



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం లోని తిమ్మాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అందెల ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని మన ధర్మాన్ని ఎప్పటికప్పుడు కాపాడుకుంటూ ఉండాలని అన్నారు, గ్రామంలో నూతన దేవాలయం నిర్మించుకోవడం సంతోషకర విషయమని అన్నారు,అదేవిధంగా పెద్దమ్మ తల్లి ఆశీస్సులు తిమ్మాపూర్ గ్రామ ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ ముదిరాజ్ సంఘం సభ్యులు కలిసి శ్రీరాములుని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండలం మాజీ ఎంపీపీ మంద జ్యోతి పాండు గారు, అసెంబ్లీ కన్వీనర్, దేవేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, బిక్షపతి,రాజేందర్ రెడ్డి, తారే మల్లేష్ యాదవ్, ఢిల్లీ వెంకటేష్ ముదిరాజ్,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## మూసీ నిర్వాసితులను రెచ్చగొట్టడం తగదు

### బిఆర్ఎస్ నేతలపై మంత్రి సీతక్క ఫైర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మూసీ నిర్వాసితులను బీఆర్ఎస్ నాయకులు రెచ్చగొట్టేలా వ్యవహరిస్తోందని మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. ఇవాళ గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.. మూసీ నిర్వాసితులకు ప్రభుత్వం పక్కా ఇండ్లను కేటాయిస్తుందన్నారు. నిర్వాసితులను ఆగం చేస్తూ.. బీఆర్ఎస్ రాజకీయ ఆక్కసు డ్రామాలడుతుందన్నారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుంది. ప్రధాని మోదీ రైతులకు నల్ల చట్టాలను అమలు చేస్తే కేసీఆర్?మద్దుతు పలికారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులు పట్టించుకోలేదు. కనీసం సన్నవడ్లకు బోనస్ ఇవ్వలేదు. ఏకకాలంలో రూ. లక్ష రుణమాఫీ చేయలేదు. ఇప్పుడు రైతుల పేరుతో దొంగ ధర్నాలు చేస్తున్నారు. ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెల్లినట్లుగా రైతుల కోసం బీఆర్ఎస్ మొసలి కన్నీరు పెడుతుంది. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్?లేదు. వేల ఫామ్?హౌస్?లకు ఫ్రీ కరెంట్?ఇచ్చిన కేసీఆర్?పేదల బాగు కోసం పట్టించుకోలేదు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంది. రాష్ట్రంలో ఎక్కడ చూసిన ఇందిరమ్మ ఇల్లు కనిపిస్తున్నాయి. సామాజిక న్యాయానికి కాంగ్రెస్? కేరాఫ్?అడ్రస్. త్వరలోనే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుంది' అని మంత్రి సీతక్క అన్నారు. గడ్డ అన్నారం మార్కెట్?కు మంచి పేరు ఉందని, నూతన పాలకవర్గం కష్టపడి పనిచేయాలని మంత్రి సీతక్క తెలిపారు. ఈ క్రమంలో ప్రజా సమస్యలపై ÷ట్?చేసిన చిలుక మధుసూదన్?రెడ్డి చైర్మన్?పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. రైతులకు మరింత ఉపయోగపడేలా ఈ మార్కెట్‌ను తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. కాంగ్రెస్ రైతు సంక్షేమ పథకాలను ఎప్పుటికప్పుడు రైతులు చేరుకునేలా నూతన పాలకవర్గ సభ్యులు పనిచేయాలన్నారు.

# రైతులను కాపాడుకుందాం


### ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొడదాం.. మూసీనది ప్రక్షాళనపై చర్చిద్దాం.. సహకరిద్దాం సభలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**ఎల్బీనగర్, క్రైమ్ మిర్రర్:** మూసీ ప్రక్షాళనపై చర్చించి.. రైతులకు సహకరిద్దామని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మూసీ నది ప్రక్షాళనపై సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన కార్యక్రమంపై ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లోని మూసీ పరివాహక ప్రాంత రైతులతో ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ లోని శుభం కన్వెన్షన్ లో శనివారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్, టీ పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, మందుల సామేల్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బి.లక్ష్మారెడ్డి, రోడ్డు, భవనాల కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మూసీ ప్రక్షాళన చేస్తామని తెలిపారు. ప్రజల మీద భారం పడకుండా చూస్తామని అన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం మూసీనదిలో మంచినీటిని తీసుకురావాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మూసీనది ప్రక్షాళన గురించి సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన కార్యక్రమంపై ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లోని మూసీ పరివాహక ప్రాంత రైతులతో సమావేశం కావడం శుభ పరిణామమని అన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. మూసీనది ప్రక్షాళన తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా కారణంగా మూసీ మురికి కూపంగా తయారైందని మండిపడ్డారు. హైదరాబాద్ మహా నగర భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేపడుతున్న మూసీ ప్రక్షాళన కోసం రైతులు సహకరించాలని కోరారు. మూసీ ప్రక్షాళన గురించి బీఆర్ఎస్, బీజేపీ నాయకులు తలోమాట మాట్లాడుతూ ప్రజలను తప్పుతోవ పట్టిస్తున్నారని అన్నారు. కాలకూట విషంలా మారి మానవాళి మనుగడకే ప్రమాదంగా పరిణమించిన మూసీ నదిని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. మూసీ పరివాహక ప్రాంతాలు దోమలకు అడ్డాగా మారాయని, దీనివల్ల ప్రజలు రోగాల్లో పడిన పడుతున్నారని అన్నారు. మూసీ నది కాలుష్యంతో జల జీవాలు దాదాపు అంతరించిపోగా పశు సంపద కూడా క్రమేపీ కనుమరుగవుతోందని తెలిపారు. ఈ నీళ్లు తాగిన పశువులు సూడి నిలవక వట్టి పోతున్నాయని, ఈ పశువులను సాకలేక పాడి రైతులు దళారులకు తక్కువ ధరలకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ నది కాలుష్యంతో ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం పడుతుందని, ఈ నది పైకి ఆహ్లాదం, లోపల కాలకూట విషంగా మారిందన్నారు. ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో పరవళ్లు తొక్కి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని భుదాన్ పోచంపల్లి, భువనగిరి, వలిగొండ, రామన్నపేట, నార్కెట్‌పల్లి, అడ్డగూడూరు, శాలిగౌరారం, జాజిరెడ్డిగూడెం మండలాల్లో పచ్చని పంటలతో, జలచరాలతో స్వచ్ఛమైన గాలి, వాతావరణంలో కళకళలాడిన మూసీ నది పరివాహక ప్రాంతాలు నేడు శవాఘారాలు అవుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పుడు ముక్కుపుటలదిరే దుర్గంధం, దుర్వాసనలు. ఈ ప్రాంతాల్లో ప్రస్తుతం కాలుష్యనీటి కారణంగా వరి పంట దిగుబడి తగ్గిపోయిందని తెలిపారు. ఆ పండిన పంట సైతం రంగు మారి, తాలు రూపంలో బరువు తక్కువగా పండుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మూసీ ప్రక్షాళనకు యుద్ధ ప్రాతిపదికన నడుం బిగిస్తేనే రాబోయే తరాలకు మేలు చేసినవారమవుతారని, లేదంటే భవిష్యత్తు తరాలకు అన్యాయం చేసినవారవుతారని అన్నారు. మూసీనది 5.5 టి.ఎం.సీల నీటిని నిల్వ చేసే సామర్థ్యం కలిగి ఉందని తెలిపారు. గత ప్రభుత్వం విస్మరించిన మూసీ ప్రక్షాళనను ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి ప్రక్షాళన అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటే రైతుల సహకారం అవసరం, మీ అందరూ నడుంబిగించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతన్నలను కోరారు. ఈ కార్యక్రమంలో బండ్రు శోభారాణి, డిసిసి అధ్యక్షులు అండం సంజీవరెడ్డి, చెవిటి వెంకన్న యాదవ్, శంకర్ నాయక్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 30 రకాల ప్రభుత్వ పథకాలకు ఒకటే ఫ్యామిలీ డిజిటల్ కార్డు..!

### ఇప్పటికే ప్రారంభమైన పైలెట్ ప్రాజెక్టు సర్వే




చండూరు, క్రైమ్ మిర్రర్: 30 రకాల ప్రభుత్వ పథకాలకు ఒకటే డిజిటల్ కార్డును ప్రభుత్వ రూపొందిస్తుంది. ఇందులో భాగంగా నియోజవర్గానికి ఒక గ్రామం, మున్సిపాలిటీలో ఒక వార్డును ఎంపిక చేసి పైలెట్ ప్రాజెక్టు కింద సర్వేను మొదలుపెట్టింది. సర్వే విజయవంతంగా ముగిసిన తర్వాత లోటుపాటలు ఏమైనా ఉంటే సరిచేసి ఆ తర్వాత అంతటా డిజిటల్ కార్డు నమోదు సర్వేను ప్రభుత్వం చేపట్టనుంది. చండూరు మున్సిపాలిటజీకి సంబంధించి మూడో వార్డులో సర్వే జరుగుతుంది. ఇంతకాలం రేషన్ కార్డు వుంటే ప్రభుత్వం బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందించేది. ఆరోగ్య శ్రీ కార్డు వుంటే వైద్యం కోసం ప్రభుత్వం సాయం చేసేది. ఇక రైతు భీమా, రైతు భరోసా, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ వంటి ప్రభుత్వ పథకాలు పొందాలంటే అనేక పత్రాలు అవసరమయ్యేవి. ఈ పద్దతిని మార్చి అటు ప్రజలు, ఇటు పాలకులకు సౌకర్యవంతంగా వుండే విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం తీసుకువస్తోంది. ప్రభుత్వం ఒక్కటే, కుటుంబమూ ఒక్కటే ... కానీ వేరువేరు శాఖలు వివిధ పథకాల కోసం సమాచారం సేకరించేవి. ఇప్పుడలా కాదు... ప్రభుత్వం ఒకేసారి ఆ కుటుంబం వివరాలను సేకరిస్తుంది. అన్ని వివరాలతో కూడిన ఓ డిజిటల్ కార్డును కేటాయిస్తుంది. తద్వారా ఒక్క క్లిక్ తో ఆ కుటుంబ సభ్యుల వివరాలు ప్రభుత్వానికి అందుబాటులోకి వస్తాయి. కాబట్టి ప్రభుత్వ పథకాల కోసం ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరగడం...లేదంటే ప్రతిసారి అధికారులు ప్రజలవద్దకు వెళ్లి వివరాలు సేకరించే బాధ తప్పుతుంది. ఈ ప్యామిలీ డిజిటల్ కార్డు వివరాలు అన్ని ప్రభుత్వ శాఖలకు అందుబాటులో వుంటాయి. దీంతో తెలంగాణ ప్రభుత్వం అందించే దాదాపు 30 రకాల పథకాలు, సేవలకు ఈ డిజిటల్ కార్డు కీలకం కానుంది. ఇలా వన్ నేషన్ వన్ రేషన్ మాదిరిగానే 'వన్ స్టేట్ వన్ కార్డు' విధానాన్ని తీసుకువస్తోంది రేవంత్ ప్రభుత్వం. ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డే ఇక రేషన్, పెన్షన్, రైతు భరోసా, రైతు భీమా కార్డు... ఇందిరమ్మ ఇళ్లు, ఫీజు రియింబర్స్ మెంట్, 200 యూనిట్ల ఉచిత కరెంట్, మహిళల ఉచిత ప్రయాణం , 500 రూపాయల సిలిండర్ల వంటి పథకాలకు ఇదే అర్హత. ఇప్పుడు సేకరించే సమాచారం ప్రతి ప్రభుత్వ శాఖకు అందుబాటులో వుంటుంది...తద్వారా ఏ పథకానికి ఎవరు అర్హులు, ఎవరు అనర్హులు అన్నది ఈజీగా గుర్తించవచ్చు. ఇంట్లో పెళ్లయి కొత్త కోడలు వచ్చినా లేదా అమ్మాయి మరో ఇంటికి వెళ్లినా ఆ వివరాలను వెంటనే కంప్యూటరైజ్ చేసి ఫ్యామిలీ డిజిటల్ కార్డులో నమోదు చేస్తారు. అలాగే కుటుంబంలో పెద్దవాళ్లు చనిపోయినా ఆ వివరాలను ఫ్యామిలీ కార్డులో నమోదవుతాయి. కాబట్టి ఇప్పుడున్న రేషన్ కార్డులా ప్రతిసారి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి వివరాలు సవరించుకోవాల్సిన అవసరం వుండదు.

## డిజిటల్ కార్డులతో బహుళ ప్రయోజనం

### రేషన్, ఆరోగ్యం, పింఛన్.. అన్నింటికీ ఒకటే కార్డు

### అందుబాటులోకి వస్తే పలు సమస్యలకు చెక్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి అందించే ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పన కసరత్తు తుది దశకు చేరుకుంది. ఏకీకృత కార్డు ద్వారా సంక్షేమ కార్యక్రమాలు అందాలన్న లక్ష్యంతో చేపట్టిన కార్డు ద్వారా మేలు జరగనుంది. రేషన్, ఆరోగ్యం, పింఛన్.. అన్నింటికీ ఒకటే కార్డు ఉండాలన్న సంకల్పంతో ప్రక్రియను చేపట్టారు. కార్డుపై కుటుంబ యజమాని ఫొటో కూడా ఉంటుంది. కుటుంబ యజమానిగా మహిళనే గుర్తించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో కార్డుపై వారి ఫొటోనే ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రజల వివరాలు నమోదు కానున్నాయి. ప్రధానంగా ఆరోగ్య, ఆర్థిక వివరాలు నమోదు చేస్తారు. నాలుగు రాష్టాల్లో అధ్యయనం చేసిన అధికారులు అక్కడ అనుసరిస్తున్న విధానాలను సీఎంకు వివరించారు. వీటిలో మెరుగైన అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ రూపొందిస్తున్న డిజిటల్‌కార్డు దాదాపు ఓ కొలిక్కి వచ్చినట్లు సమాచారం.కార్డులో ఏయే అంశాలు ఉండాలి.. ముందుగా ఏ పథకాలను ఇందులో చేర్చాలన్న విషయాలపై ప్రభుత్వం ప్రాథమికంగా ఓ అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ప్రత్యేకంగా ఓ క్యూఆర్ కోడ్ ఉంటుంది. అదేవిధంగా కుటుంబం మొత్తానికి ఆధార్ తరహాలో ఓ ప్రత్యేక సంఖ్య ఉంటుంది. ఆ కుటుంబంలోని సభ్యులకు ఒక్కొక్కరికి విడివిడిగా ప్రత్యేక సంఖ్య ఇస్తారు. గత పది రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్డుల రూపకల్పనపై ఉన్నతాధికారులతో ఐదారు సమావేశాలు నిర్వహించారు. అక్కడి వాటిలో మేలైన అంశాలను తీసుకుంటూ కార్డు రూపకల్పన దాదాపు కొలిక్కి వచ్చినా కొంతమేర మార్పుచేర్పులు జరిగే అవకాశాలున్నాయి. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్టు సర్వేను ఈనెల 3న సీఎం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ కార్డులో తొలుత రేషన్, మహాలక్ష్మి పథకాల లబ్దిదారులను అనుసంధానం చేయనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో ఇప్పటికే 89 లక్షలకుపైగా రేషన్ కార్డులున్నాయి. తొలుత ఈ కార్డులు, అందులో లబ్దిదారుల్ని డిజిటల్ కార్డుల్లో చేరుస్తారు. కొత్తగా ఇచ్చే రేషన్ కార్డుల వివరాల్ని ఆ తర్వాత చేర్చనున్నట్లు సమాచారం. అదేవిధంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ అమలవుతోంది. వీరి వివరాల్ని కూడా డిజిటల్ కార్డులో తొలి దశలోనే అనుసంధానించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆ తర్వాత రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, పింఛన్ల పథకాలు, లబ్దిదారుల్ని డిజిటల్ కార్డులో చేర్చే అవకాశాలున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో రేషన్‌కు ఒకటి.. ఆరోగ్యానికి మరోటి.. ఇతర పథకాలకు ఇంకోటి.. ఇలా వేర్వేరుగా కార్డులు ఉన్నాయి. ఇక నుంచి ఒకే కార్డులో లబ్దిదారులు అర్హత కలిగిన అన్ని సంక్షేమ పథకాల వివరాలు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డును తీసుకువస్తోంది. ఒకే రాష్ట్రం.. ఒకే కార్డు(వన్ స్టేట్. వన్ డిజిటల్ కార్డ్) విధానంతో ముందుకు వెళుతోంది. పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ కన్వీనర్‌గా సీనియర్ అధికారులతో ప్రత్యేక కమిటీ వేసింది.




# రిస్క్ తీసుకునే ఇన్వెస్టర్లకు కొత్త సాధనం

## కనీసం రూ.10 లక్షల పెట్టుబడి

## ఫండ్స్, పీఎంఎస్‌కు ప్రత్యామ్నాయం

## ప్యాసివ్ ఫండ్స్‌కు 'ఎంఎఫ్ లైట్'

## ఇకపై వేగంగా రైట్స్ ఇష్యూలు

న్యూఢిల్లీ: పెట్టుబడులపై అధిక రిస్క్ తీసుకునే ఇన్వెస్టర్ల కోసం సెబీ 'న్యూ అస్సెట్ క్లాస్' (కొత్త సాధనం)ను ప్రవేశపెట్టింది. అలాగే, ప్యాసివ్ ఫండ్స్‌కు ప్రోత్సాహకంగా 'ఎంఎఫ్ లైట్%-%టచ్' కార్యాచరణను అనుమతించింది. ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు సంబంధించి నిబంధనల సవరణలకూ ఆమోదం తెలిపింది. ఇలా 17 ప్రతిపాదనలకు సెబీ బోర్డు సమావేశంలో ఆమోదం లభించింది. అందరూ అనుకున్నట్టు ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్అండ్‌వో)లో రిటైల్ ట్రేడర్ల స్పెక్యులేషన్ కట్టడిపై ఎలాంటి నిర్ణయాలు తీసుకోకపోవడం గమనార్హం. సెబీ ఛైర్‌పర్సన్ మాధవి పురి బుచ్‌పై అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ సంస్థ, కాంగ్రెస్ పార్టీ ఆరోపణల తర్వాత జరిగిన మొదటి బోర్డు సమావేశం ఇది కావడంతో అందరిలోనూ దీనిపై ఆసక్తి నెలకొంది. మ్యూచువల్ ఫండ్స్‌లో రూ.100 నుంచి ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సేవలు (పీఎంఎస్) పొందాలంటే కనీసం రూ.50 లక్షలు పెట్టుబడి పెట్టాలి. రాబడుల కోసం రిస్క్ తీసుకునే సామర్థ్యం ఉన్నప్పటికీ, రూ.50 లక్షల పెట్టుబడి అందరికీ సాధ్యం కాకపోవచ్చు. ఈ తరహా ఇన్వెస్టర్ల కోసం మ్యూచువల్ ఫండ్స్, పీఎంఎస్‌కు ప్రత్యామ్నాయంగా కొత్త ఉత్పత్తిని సెబీ ప్రవేశపెట్టింది. దీనిపై ప్రజల నుంచి అభిప్రాయాలు సైతం స్వీకరించింది. ఈ సాధనంలో డెరివేటివ్స్‌లో పెట్టుబడులకు అనుమతి ఉంటుంది. రుణాలు తీసుకోవడానికి అనుమతి ఉండదు. అన్‌లిస్టెడ్, అన్‌రేటెడ్ సెక్యూరిటీల్లో ఇన్వెస్ట్ చేయడానికి కూడా అనుమతి లేదు.

**టీప్లస్0**

ప్రస్తుతం టీప్లస్1 సెటిల్‌మెంట్ విధానం అమల్లో ఉంది. అంటే స్టాక్స్ కొనుగోలు చేసిన మరుసటి పనిదినంలో దాన్ని సెటిల్ చేస్తారు. తదుపరి దశలో టీప్లస్0కు మళ్లాలన్నది సెబీ ప్రణాళిక. ఇందులో భాగంగా 25 స్క్రిప్‌లకు ఆప్షనల్ (ఐచ్ఛికం) ట్లేస్0 విధానం (ట్రేడింగ్ రోజే సెటిల్‌మెంట్) అమల్లో ఉంది. ఇప్పుడు టాప్%-%500 (మార్కెట్ విలువ పరంగా) స్టాక్స్‌కు టీప్లస్0 విధానాన్ని ఐచ్ఛికంగా చేస్తూ సెబీ నిర్ణయం తీసుకుంది. రిజిస్టర్డ్ స్టాక్ బ్రోకర్లు అందరూ తమ ఇన్వెస్టర్లకు టీప్లస్0 సెటిల్‌మెంట్‌ను ఆఫర్ చేయవచ్చు. ఇందుకోసం ప్రత్యేకమైన బ్రోకరేజీ చార్జీలను వసూలు చేసుకునే స్వేచ్ఛను సెబీ కల్పించింది. మ్యూచువల్ ఫండ్స్ సైతం టీప్లస్0 విధానాన్ని పొందొచ్చు.

ఎంఎఫ్ లైట్

ప్యాసివ్ పండ్స్‌కు సంబంధించి సరళించిన కార్యాచరణను సెబీ ప్రకటించింది. కేవలం ప్యాసివ్ ఫండ్స్‌ను నిర్వహించే సంస్థలకు నిబంధనల భారాన్ని తగ్గించింది. కేవలం ప్యాసివ్ ఫండ్స్ రూపంలో ప్రవేశించే కొత్త సంస్థలకు మార్గం తేలిక చేసింది. నికర విలువ, ట్రాక్ రికార్డు, లాభదాయకత పరిమితులను తగ్గించింది.

**రైట్స్ ఇష్యూ వేగవంతం**

రైట్స్ ఇష్యూలు వేగంగా పూర్తి చేసేందుకు సెబీ కొత్త నిబంధనలు రూపొందించింది. దీని కింద బోర్డు ఆమోదించిన నాటి నుంచి 23 పనిదినాల్లో రైట్స్ ఇష్యూ ముగుస్తుంది. ప్రస్తుతం 317 రోజుల సమయం తీసుకుంటోంది. ప్రిఫరెన్షియల్ అలాట్‌మెంట్‌కు పట్టే 40 రోజుల కంటే కూడా తక్కువ కానుంది.

**ఇతర నిర్ణయాలు..**

' సెకండరీ మార్కెట్‌లో (నగదు విభాగం) యూపీఐ బ్లాక్ విధానం (ఏఎస్‌బీఏ) లేదా 3ఇన్1 ట్రేడింగ్ సదుపాయం ద్వారా ఇన్వెస్టర్లు ట్రేడ్ చేసుకోవచ్చు. 2025 ఫిబ్రవరి 1 నుంచి ఇది అమల్లోకి రానుంది. ప్రస్తుతం మాదిరే తమ బ్యాంక్ ఖాతా నుంచి నిధులను ట్రేడింగ్ అకౌంట్‌కు బదిలీ చేసి కూడా ట్రేడ్ చేసుకోవచ్చు. ప్రస్తుతం ఐపీవో దరఖాస్తుకు ఏఎస్‌బీఏ విధానం అమల్లో ఉన్న సంగతి తెలిసిందే.

ఆఫ్‌షోర్ డెరివేటివ్ ఇన్‌స్ట్రుమెంట్లను (ఓడీఐలు) జారీ చేసే విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లకు (ఎఫ్‌పీఐలు) సంబంధించి పర్యవేక్షణ యంత్రాంగం ఏర్పాటు కానుంది. ఎఫ్‌పీఐలు తమ నుంచి ఓడీఐలను పొందిన వారి వివరాలను సరిగ్గా అందిస్తున్నాయా? అన్నది ఈ యంత్రాంగం పర్యవేక్షించనుంది.




# ఐదోరోజూ అదే తీరు

## భారీ నష్టాల్లోనే స్టాక్ మార్కెట్లు

## సెన్సెక్స్ 809, నిఫ్టీ 235 పాయింట్లు క్షీణత

ముంబై, అక్టోబర్ 4: దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాలు కొనసాగుతున్నాయి. పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతుండటం, విదేశీ మదుపరులు భారీగా నిధులను ఉపసంహరించుకోవడంతో వరుసగా ఐదోరోజూ భారీగా నష్టపోయాయి. నష్టాల ప్రారంభమైన సూచీలు చివరివరకు అదే ట్రెండ్‌ను కొనసాగించాయి. ఎఫ్ఎంసీజీ, ఎనర్జీ రంగ షేర్లలో అమ్మకాలు పోటెత్తడంతో వారాంతం ట్రేడింగ్‌లో 30 షేర్ల ఇండెక్స్ సూచీ 800 పాయింట్లకు పైగా నష్టపోయింది 1,835.63 పాయింట్ల శ్రేణిలో కదలాడిన సెన్సెక్స్ చివరకు 808.65 పాయింట్లు కోల్పోయి మూడు వారాల కనిష్ఠస్థాయి 81,688.45 వద్దకు పడిపోయింది. అటు ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 235.50 పాయింట్లు జారుకొని 25,014.60 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 25 వేల పాయింట్ల దిగువకు పడిపోయిన సూచీ చివర్లో ఈ భారీ నష్టాలను తగ్గించుకోగలిగింది. భారీ నష్టాలు మదుపరులకు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. గత ఐదు రోజుల్లో ఏకంగా మదుపరులు రూ.16 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. గతంలో రికార్డు స్థాయిలో దూసుకుపోయిన బీఎస్ఈలో లిట్కస్టెన సంస్థల విలువ అంతే వేగంతో పాతాళంలోకి జారుకున్నది. ఇదే క్రమంలో శుక్రవారం బీఎస్ఈలో లిట్కస్టెన కంపెనీల విలువ రూ.16,26,691.48 కోట్లు కరిగిపోయి రూ.4,60,89,598.54 కోట్ల(5.49 ట్రిలియన్ డాలర్లు)కు జారుకున్నది. గత ఐదు రోజుల్లో సెన్సెక్స్ 4,147.67 పాయింట్లు లేదా 4.83 శాతం నష్టపోయింది.

# 'ఐఫోన్ 16 ప్రో'పై అసంతృప్తి: సెట్ చేసుకోవడానికి 24గంటలు



ఇటీవల మార్కెట్లో లాంచ్ అయిన ఐఫోన్ 16 సిరీస్ మొబైల్స్ కోసం చాలామంది జనం ఎగబడ్డారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. అయితే.. శాన్ ఫ్రాన్సిస్కోలో ఉన్న భారతీయ సంతతికి చెందిన టెక్ ఎగ్జిక్యూటివ్ ఆదిత్య అగర్వాల్ కొత్త ఐఫోన్ కొనుగోలు చేయడం సమయం వృథా అంటూ ట్వీట్ చేశారు. చాలామంది తమ వద్ద పాత ఐఫోన్స్ స్థానంలో కొత్త ఐఫోన్స్ భర్తీ చేస్తున్నారు. పాత ఐఫోన్ నుంచి కొత్త ఐఫోన్‌కు అప్‌గ్రేడ్ అవ్వడం సమయం వృథా అంటూ తన ఎక్స్ వేదికగా యాపిల్ ఐఫోన్ 16 ప్రో పట్ల తన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈయన ఐఫోన్ 14 ప్రో నుంచి ఐఫోన్ 16 ప్రోకు మారినట్లు వెల్లడించారు. కొత్త ఫోన్ తనను చాలా నిరాశపరిచింది అన్నారు. ఐఫోన్ 14 ప్రో, ఐఫోన్ 16 ప్రో మధ్య ఉన్న వ్యత్యాసం చెప్పలేను, అయితే ఏఐ సామర్థ్యాల పరంగా ఐఫోన్ 15, 16 మధ్య ఎక్కడ తేడా ఉందో అర్థం కావడం లేదని అన్నారు. కొత్త ఫోన్ సరిగ్గా సెట్ చేయడానికి తనకు 24 గంటల సమయం పట్టిందని అన్నారు. టెక్ ఎగ్జిక్యూటివ్ చేసిన వ్యాఖ్యలతో కొందరు ఏకీభవించారు. ఇందులో ఒకరు కేవలం యూఎస్‌బీ-సీ ప్లగ్ కోసం మాత్రమే మారానని చెప్పుకొచ్చారు. మరొకరు కూడా కొత్త ఐఫోన్‌కు అప్‌గ్రేడ్ అవ్వడం సమయం వృథానే అంటూ పేర్కొన్నారు.

# ఇండియా పోస్ట్, అమెజాన్ జత




న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా డెలివరీ సర్వీసుల సామర్థ్యాన్ని పెంపొందించుకునే బాటలో ఈకామర్స్ దిగ్గజం అమెజాన్, పోస్టల్ శాఖ(ఇండియా పోస్ట్) జతకట్టాయి. ఇందుకు అమెజాన్ ట్రాన్స్‌పోర్టేషన్ సర్వీసెస్, ఇండియా పోస్ట్ అవగాహనా ఒప్పందాన్ని(ఎంవోయూ) కుదుర్చుకున్నాయి. దాంతో దేశవ్యాప్త లాజిస్టిక్స్ సర్వీసుల్లో వ్యూహాత్మక భాగస్వామ్యానికి తాజాగా తెరతీశాయి. సామర్థ్యాల పెంపు, పటిష్ఠంగా వనరుల వినియోగం, రవాణా నెట్‌వర్క్‌లను పంచుకోవడం తదితరాల ?కోసం పరస్పరం సహకరించుకోనున్నట్లు సంయుక్త ప్రకటనలో వివరించాయి. 1,65,000 పోస్టాఫీసుల నెట్‌వర్క్ కలిగిన ఇండియా పోస్ట్ దేశవ్యాప్తంగా ఈకామర్స్‌ను విస్తరించేందుకు దోహదపడనున్నట్లు పోస్టల్ సెక్రటరీ వందితా కౌల్ పేర్కొన్నారు. ఇండియా పోస్ట్ సర్వీసులను ఆధునీకరించడం, నూతన సాంకేతికతలను వినియోగించడం తదితర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అమెజాన్‌తో చేతులు కలిపినట్లు వివరించారు. నిజానికి 2013లోనే కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్స్ దేశవ్యాప్త డెలివరీలకు అమెజాన్ ఇండియా పోస్ట్‌తో భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకుంది. ఇక 2023లో సమీకృత విదేశీ లాజిస్టిక్స్ సొల్యూషన్ల కోసం రెండు సంస్థలు ఎంవోయూ కుదుర్చుకున్నాయి. తద్వారా సూక్ష్మ, చిన్న, మధ్యతరహాసంస్థ (ఎంఎస్ఎంఈ)ల ఈకామర్స్ ఎగుమతులకు తెరతీశాయి.




# నిస్సాన్ మాగ్నైట్ మళ్లీ వచ్చేసింది.. సరికొత్తగా..

సరికొత్త రూపం సంతరించుకున్న నిస్సాన్ మాగ్నైట్ ఎట్టకేలకు భారత్‌లో విడుదలైంది. దీని ధర (ఎక్స్-షోరూమ్) రూ. 5.99 లక్షల నుండి ప్రారంభమవుతుంది. ఇది విసియా, విసియా ప్లస్, ఏసెంటా, ఎన్-కనెక్టా, టెక్నా, టెక్నా ప్లస్ అనే ఆరు వేరియంట్‌లలో, రెండు ఇంజన్ ఆప్షన్‌లతో లభిస్తుంది.

# సేవల రంగం కుదేలు

## సెప్టెంబర్‌లో 10 నెలల కనిష్ఠానికి కార్యకలాపాలు

## కొత్తగా లేని వ్యాపారం, అంతర్జాతీయ అమ్మకాలూ పతనం

## హెచ్ఎస్‌బీసీ ఇండియా సర్వీసెస్ బిజినెస్ యాక్టివిటీ ఇండెక్స్

న్యూఢిల్లీ: దేశీయ సేవా రంగ కార్యకలాపాలు గత నెలలో దారుణంగా పడిపోయాయి. సెప్టెంబర్‌లో 10 నెలల కనిష్ఠానికి దిగజారినట్టు శుక్రవారం విడుదలైన హెచ్ఎస్‌బీసీ ఇండియా సర్వీసెస్ బిజినెస్ యాక్టివిటీ ఇండెక్స్ నెలవారీ సర్వేలో తేలింది. ఆగస్టులో ఈ సూచీ 60.9గా ఉంటే.. సెప్టెంబర్‌లో 57.7కే పరిమితమైంది. గత ఏడాది నవంబర్ తర్వాత ఈ స్థాయిలో గణాంకాలు పతనం కావడం ఇదే తొలిసారి.

గత నెల కొత్తగా జరిగే వ్యాపార కార్యకలాపాలు బాగా తగ్గుముఖం పట్టాయని, అంతర్జాతీయ అమ్మకాలు సైతం పడిపోయాయని, ఉత్పాదకత కూడా క్షీణించిందని ఈ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ)లో స్పష్టమైంది. అందుకే ఈ ఏడాదిలో మొదటిసారి 60 కంటే తక్కువకు స్కోర్ దిగజారినట్టు హెచ్ఎస్‌బీసీ ఇండియా ప్రధాన ఆర్థికవేత్త ప్రంజుల్ భండారి చెప్పారు. కాగా, మార్కెట్‌లో తీవ్రమైన పోటీ, ధరల ఒత్తిళ్లు, వినియోగదారుల ప్రాధాన్యతలో మార్పులు వంటివి ఇండెక్స్ వృద్ధిలో పతనానికి కారణమైనట్టు ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. పీఎంఐ తాజా గణాంకాలు భారతీయ తయారీ రంగంలో నెలకొన్న ప్రమాదకర పరిస్థితులకు అద్దం పడుతున్నాయి. దేశంలోకి పెరుగుతున్న దిగుమతుల కారణంగా ఇప్పటికే స్థానికంగా ఉత్పాదకత పడిపోతున్నది. ఇక కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన 'మేక్ ఇన్ ఇండియా'తో ఒనగూరిందేమీ లేదని ఇటీవల విడుదలైన గణాంకాలే తేల్చాయి. ఈ క్రమంలో దిగుమతుల్ని తగ్గించి, ఎగుమతుల్ని పెంచే దిశగా అడుగులు పడకపోతే భారీ మూల్యమే చెల్లించుకోవాల్సి వస్తుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. పొరుగు దేశం చైనాతో పెరుగుతున్న వాణిజ్య లోటుపైనా ఇండస్ట్రీ నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. దేశీయ మార్కెట్‌లో చైనా కంపెనీల వ్యాపార కార్యకలాపాలు చాప కింద నీరులా విస్తరిస్తుండటం ఇప్పుడు భారత ఆర్థిక వ్యవస్థకు పొంచి ఉన్న ప్రధాన ముప్పుగా వారు అభివర్ణిస్తున్నారు. కొన్ని రంగాల్లోకి చైనా కంపెనీల రాకను అడ్డుకుంటున్నప్పటికీ.. ఇతర మార్గాల ద్వారా అక్కడి మూలాలున్న సంస్థలు భారత్‌లోకి ప్రవేశిస్తూనే ఉండటం ఆందోళనకరంగా తయారైంది. దేశీయ స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో చైనా సంస్థలదే హవా అన్న విషయం తెలిసిందే. గృహోపకరణాలు, ఇతర డిజిటల్



పరికరాలు, ఆటో రంగంలోనూ ఆ దేశ ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీంతో దేశీయంగా తయారీ బలపడేలా మోదీ సర్కారు ప్రభావవంతమైన చర్యలు తీసుకోవాలని, ప్రోత్సాహకాలు, రాయితీలు అందిస్తే త్వరితగతిన మెరుగైన ఫలితాలను సాధించవచ్చనీ మెజారిటీ నిపుణులు చెప్తున్నారు. ప్రస్తుత మందగనం వేళ ఇది చాలా అవసరమని అంటున్నారు.

# దివాన్షికి రెండో స్వర్ణం

### జూనియర్ వరల్డ్ చాంపియన్‌షిప్

లిమా (పెరూ): ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ వరల్డ్ చాంపియన్‌షిప్‌లో భారత్ స్వర్ణ పతకాల పంట పండిస్తోంది. శనివారం జరిగిన 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టోల్ ఈవెంట్‌లో దివాన్షి స్వర్ణం గెలిచింది. ఫైనల్‌లో దివాన్షి 600 పాయింట్లకు గాను 564 పాయింట్లు స్కోరు చేసి అగ్రస్థానంలో నిలిచింది. ఈ టోర్నీలో ఆమెకు ఇది రెండో స్వర్ణం. భారత్‌కే చెందిన పరిషా గుప్త (559) రజతం సాధించగా మాన్వి జైన్ (557) కాంస్యం దక్కించుకుంది. దీంతో ఈ ఈవెంట్‌ను భారత్ క్లీన్‌స్వీప్ చేయడం విశేషం. ఇదే పోటీ పురుషుల విభాగంలో సూరజ్ శర్మ 571 పాయింట్లతో స్వర్ణం సాధించగా ముకేశ్ (568)కు కాంస్యం దక్కింది.



# నేటి నుంచే టీ20 పోరు

## గ్వాలియర్‌లో భారత్, బంగ్లా తొలి మ్యాచ్

## రాత్రి 7 గంటలకు.. స్పోర్ట్స్ 18లో లైవ్

గ్వాలియర్: స్వదేశంలో భారత్ మరో టీ20 సిరీస్‌కు సిద్ధమైంది. ఇటీవలే ముగిసిన రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో బంగ్లాదేశ్‌ను 2-0తో ఓడించి జోరుమీదున్న టీమ్‌ఇండి యా.. పొట్టి పోరులోనూ అదే దూ కుడు ప్రదర్శించాలనే పట్టుదలతో ఉంది. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో కొత్తగా పునర్నిర్మించిన శ్రీమంత్ మాధవరావు సింధియా స్టేడియం ఈ మ్యాచ్‌కు ఆతిథ్యమివ్వనుంది. 14 ఏండ్ల తర్వాత ఈ స్టేడియంలో జరుగనున్న తొలి అంతర్జాతీయ మ్యాచ్ ఇదే.త్వరలో న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్ నేపథ్యంలో యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్, అక్షర్ పటేల్, మహ్మద్ సిరాజ్ వంటి కీలక ఆటగాళ్లకు విరామమిచ్చిన భారత్.. యువ ఆటగాళ్లను పరీక్షించనుంది. నయా పేస్ సంచలనం మయాంక్ యాదవ్, యువ ఆల్ రౌండర్ నితీశ్ రెడ్డి, పేసర్ హర్షిత్ రాణా తొలి టీ20లో అరంగేట్రం చేసే అవకాశముంది. భారత్‌తో పోల్చితే అనుభవజ్ఞులైన ఆటగాళ్లు కలిగిన బంగ్లాదేశ్.. ఆతిథ్య జట్టుకు షాకివ్వాలని ప్రణాళికలు సిద్ధం చేసింది. టెస్టుల మాదిరిగా కాకుండా టీ20లలో దూకుడుగా ఆడతామని ఇప్పటికే ఆ జట్టు సారథి లిటన్ దాస్ భారత్‌కు హెచ్చరికలు కూడా పంపాడు. దిగ్గజ ఆల్‌రౌండర్ షకిబ్ అల్ హసన్ రిటైర్మెంట్ తర్వాత ఆ జట్టు ఆడుతున్న తొలి సిరీస్ ఇదే.



# ఆసీస్ శుభారంభం

### లంకపై ఘనవిజయం... ఇంగ్లండ్‌ను భయపెట్టిన బంగ్లా



షార్జా: మహిళల టీ20 ప్రపంచకప్‌లో టైటిల్ వేటను డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా ఘనంగా మొదలుపెట్టింది. తొలి మ్యాచ్‌లోనే కంగారూలు ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. గ్రూప్-ఏలో భాగంగా షార్జా వేదికగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 6 వికెట్ల తేడాతో గెలిచింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీలంక.. 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 93 పరుగులు మాత్రమే చేయగలిగింది. నీలాక్షి డి సిల్వ (29) టాప్ స్కోరర్ కాగా హర్షిత మాధవి (23), అనుష్క సంజీవని (16) మాత్రమే రెండంకెల స్కోరు సాధించారు. ఆసీస్ పేసర్ మేగన్ షట్ (3/12) కట్టుదిట్టమైన బంతులతో లంకకు ఆరంభంలోనే చుక్కలు చూపించింది. అనంతరం ఛేదనలో ఆసీస్.. 14.2 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని పూర్తిచేసింది. ఆ జట్టు ఓపెనర్ బెత్ మూనీ (38 బంతుల్లో 43 నాటౌట్, 4 ఫోర్లు) ఆసీస్‌ను విజయతీరాలకు చేర్చింది. లంక బౌలర్లు ఆరంభంలోనే కీలక వికెట్లు పడగొట్టి ఒత్తిడి పెంచినా మూనీ, పెర్రీ (17) నిలకడగా ఆడి ఆసీస్‌కు తొలి గెలుపును అందించారు. మేగన్‌కే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

## ఇంగ్లండ్ కష్టమ్మీద..



గ్రూప్-బీలో బంగ్లాదేశ్.. మాజీ చాంపియన్ ఇంగ్లండ్‌ను భయపెట్టింది. ఇరుజట్ల మధ్య షార్జా వేదికగా ఆద్యంతం ఉత్కంఠగా సాగిన లో స్కోరింగ్ థ్రిల్లర్‌లో గెలుపు కోసం బంగ్లా ఆఖరి వరకూ పోరాడినా ఇంగ్లండ్‌నే విజయం వరించింది. ఇంగ్లీష్ జట్టు నిర్దేశించిన 119 పరుగుల స్వల్ప ఛేదనలో బంగ్లాదేశ్.. 20 ఓవర్లలో 97/7 వద్దే ఆగిపోయి 21 పరుగుల తేడాతో అపజయం పాలైంది. ఆ జట్టు యువ బ్యాటర్ సోబన్ మోస్త్రి (44) బంగ్లా గెలుపు ఆశలను మోసింది. కెప్టెన్ నైగర్ సుల్తానా (15)తో కలిసి ఐదో వికెట్‌కు 25 పరుగులు జోడించింది. కానీ సుల్తానా రనౌట్ అవడం బంగ్లా కొంపముంచింది. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు విఫలమవడంతో ఆ జట్టుకు ఓటమి తప్పలేదు. ఒకవైపు వికెట్లు పడుతున్నా మోస్త్రి మాత్రం ఒంటరిపోరాటం చేసింది. కానీ చార్లీ డీన్ వేసిన 19వ ఓవర్‌లో మూడో బంతికి ఆమె ఎల్బీడబ్ల్యూగా వెనుదిరగడంతో ఆ జట్టు ఆశలు అడియాసలయ్యా యి. ఇంగ్లండ్ బౌలర్లలో స్మిత్ (2/11), స్పిన్నర్ చార్లి డీన్ (2/22) రాణించారు. అంతకుముం దు మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్.. జట్టు నిండా టీ20 స్పెషలిస్ట్ హి ట్టర్లు ఉన్నప్పటికీ ప్రత్యర్థి స్పిన్నర్ల ధాటికి 20 ఓవర్లలో 118/7కే పరిమితమైం ది. వ్యాట్ హాడ్జ్ (41) మెరుగ్గా ఆడగా మిగిలిన బ్యాటర్లు విఫలమయ్యారు. బంగ్లాదేశ్ బౌలర్లలో ఫాతిమా ఖటూన్ (2/18), రితూ మోని (2/24), నహిదా అక్తర్ (2/32)చెరో రెండు వి కెట్ల చొప్పున పడగొట్టారు.

# అండర్ -19 క్రికెట్ విజేత కరీంనగర్

## రన్నరప్‌గా మహబూబ్‌నగర్

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 5: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) సహకారంతో వరంగల్ కేంద్రంగా గత నెల 28 నుంచి అక్టోబర్ 5 దాకా జరిగిన అండర్-19 అంతర్ జిల్లా పోటీల్లో కరీంనగర్ విజేతగా నిలిచింది. ఫైనల్‌లో కరీంనగర్ జట్టు 2 వికెట్ల తేడాతో గెలుపొంది ట్రోఫీని కైవసం చేసుకుంది. మొగిలిచర్ల క్రీడా మైదానంలో జరిగిన ఫైనల్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన మహబూబ్‌నగర్.. నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 240 పరుగులు చేసింది. ఆ జట్టులో షాదాబ్ (89) అబ్దుల్ (48) రాణించారు. ఛేదనలో కరీంనగర్.. 49.5 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 2 వికెట్ల తేడాతో విజయాన్ని అందుకుంది. విఘ్నేష్ (53) కరణ్ (50) కరీంగనర్ విజయంలో కీలకపాత్ర పోషించా రు. ఈ టోర్నీలో అత్యుత్తమంగా రాణించిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి జట్టు కు ఎం పిక చేయాలని ఆర్గనైజింగ్ కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ హెచ్‌సీఏ అధికారులను కోరారు.



## దాయాదితో అమ్మాయిలు




మహిళల ప్రపంచకప్‌లో భాగంగా హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత క్రికెట్ జట్టు ఆదివారం దాయాది పాకిస్థాన్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. గ్రూప్-ఏలో సెమీస్ బెర్తును ఖాయం చేసుకోవాలంటే టీమ్‌ఇండియాకు నేటి మ్యాచ్ అత్యంత కీలకం కానుంది. దుబాయ్ వేదికగా జరుగబోయే మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటలకు మొదలవనుంది. ఈ మ్యాచ్ స్టార్ స్పోర్ట్స్‌లో ప్రసారం కానుంది.

## జంషెడ్‌పూర్‌కు మూడో విజయం

### ఇండియన్ సూపర్ లీగ్

జంషెడ్‌పూర్: ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)లో జంషెడ్‌పూర్ ఫుట్‌బాల్ క్లబ్ మూడో విజయం నమోదు చేసుకుంది. శనివారం జరిగిన పోరులో జంషెడ్‌పూర్ జట్టు 2-0తో ఈస్ట్ బెంగాల్ ఫుట్‌బాల్ క్లబ్‌పై విజయం సాధించింది. జంషెడ్‌పూర్ జట్టు తరఫున రెయి తెచికవా (21వ నిమిషంలో), లాల్‌చుంగ్‌నుంగా (70వ ని.లో) చెరో గోల్ చేశారు. నిర్ణీత సమయంలో జంషెడ్‌పూర్ జట్టు కన్నా ఎక్కువసేపు బంతిని తమ ఆధీనంలో ఉంచుకున్న ఈస్ట్‌బెంగాల్ జట్టు వరుస దాడులతో ఒత్తిడి పెంచినా.. జంషెడ్‌పూర్ రక్షణ శ్రేణిని ఛేదించలేకపోయింది.


GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# వలస కార్మికులపై ఇంత నిర్లక్ష్యమా

## ప్రభుత్వాపై సుప్రీంకోర్టు ఆగ్రహం



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** రేషన్ కార్డుల కోసం ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వలస కార్మికులకు కార్డుల జారీలో జాప్యం చేస్తున్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. రాష్ట్రాల తీరు ఆందోళనకరమని, ఈ విషయంలో తమకు ఇక ఓపిక నశించిందని పేర్కొంది. ఈ అంశంలో ఎలాంటి ఉదాసీనతకు చోటులేదని మరోసారి స్పష్టంగా చెబుతు న్నాం. ఇక మాకు ఓపిక నశించింది. మా ఉత్తర్వులను పాటించేందుకు మీకు చివరి అవకాశం ఇస్తున్నాం. లేదంటే మీ కార్యదర్శులు కోర్టుకు రావాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. ఈ వ్యవహారంపై నవంబరు 19లోగా కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. కొవిడ్ సమయంలో వలస కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని.. సర్వోన్నత న్యాయస్థానం 2020లో దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే జాతీయ ఆహార భద్రత చట్టం కింద కోటాతో సంబంధం లేకుండా.. ఈ-శ్రమ్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న దాదాపు 8 కోట్ల వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని 2021లో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. అయితే, ఇప్పటివరకు కొన్ని రాష్ట్రాలు మాత్రమే ఈ ప్రక్రియను పూర్తి చేయగా.. మిగతా రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు జాప్యం చేస్తున్నాయి. దీంతో సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది.



# తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

## ఆకట్టుకుంటున్న కళాబృదందాల ప్రదర్శనలు

**తిరుమల, (క్రైమ్ మిర్రర్):** తిరుబమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. వరుసగా రెండోరోజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇకపోతే బ్రహ్మోత్సవాల్లో కళాబృందాల ఆటపాటలు వర్ణనాతీతం. మాడవీధుల్లో వారు స్వామి ఊరేగింపు ముందు చేసే విన్యాసాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. మొదటి రోజైన శుక్రవారం రాత్రి పెద్ద శేష వాహన సేవలో టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన కళా బృందాల ప్రదర్శనలు భక్తులకు ఆధ్యాత్మికానందం కలిగించాయి. వివిధ ప్రాంతాలకు చెందిన 14 కళాబృందాలలో 410 మంది కళాకారులు ప్రదర్శనలిచ్చారు. ఒరిస్సాకు చెందిన ఒడిస్సీ నృత్యం, తమిళనాడుకు చెందిన లతారవి ఆధ్వర్యంలో మయూర నృత్యం, కేరళ రాష్ట్రానికి చెందిన వీణ బృందం యక్షగానం, కర్నాటక కళా రూపమైన వీరగాశను చేతన్ బృందం అద్భుతంగా ప్రదర్శించారు. శ్రీకాకుళం నుండి శ్రీమతి దుర్గా భవానీ, తిరుమల నుండి శ్రీనివాసులు, రాజమండ్రి నుండి శ్రీసురేష్ బాబు, తిరుపతి బాలమందిర్ విద్యార్థులు కోలాటాలతో మంత్ర ముగ్ధులను చేశారు. హైదరాబాదుకు చెందిన శ్రీమతి లక్ష్మీదేవి బృందం ఒగ్గుడోలుతోను, తిరుపతికి చెందిన డాక్టర్ మురళీకృష్ణ బృందం మోహినీయట్టంతోను, కర్నాటకకు చెందిన శ్రీమతి వనీష బృందం పటకునిత కళా విన్యాసం, శ్రీ రవికుమార్ చిలిపిలి గొంబె నృత్యం, శ్రీ నాగేంద్ర బృందం కంసాలి రూపకంతో తమ అద్భుతమైన ప్రదర్శనలతో భక్తులకు నయనానందాన్ని కలిగించారు. ఇదిలావుంటే తిరుమల శ్రీవారి ఆలయంలో శుక్రవారం సాయంత్రం ధ్వజారోహణంతో సాలకట్ల బ్రహ్మోత్సవాలకు వైభవంగా నాంది పలికారు. తొలిరోజు రాత్రి శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్పస్వామి పెద్దశేష వాహనంలో నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. అంతకుముందు ఆలయంలో నిత్యపూజాదికాల అనంతరం ప్రధాన అర్చకులు వరుసగా శ్రీదేవి, భూదేవి, మలయప్ప, ఇతర దేవతలు, కంకణ భట్టాచార్యులైన గోవిందాచార్యులు, టీటీడీ ఈవో శ్యామలరావుకు కంకణ ధారణ చేశారు. మధ్యాహ్నం 3గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామిని బంగారు తిరుచ్చిలో మాడవీధుల్లో ఊరేగించారు. ధ్వజపటాన్ని కూడా ఊరేగిస్తూ బ్రహ్మోత్సవాలకు దేవతలందరికీ ఆహ్వానం పలికారు. సాయంత్రం 5.45- 6గంటల మధ్య మీనలగ్నంలో ధ్వజారోహణ నిర్వహించడంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. శ్రీవారికి సిఎం చంద్రబాబు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు.

# ఎన్సీపి నేత సచిన్ కుర్మీ దారుణ హత్య

**ముంబై, (క్రైమ్ మిర్రర్):** ఎన్‌సిపి నేత దారుణ హత్యకు గురయ్యారు. ఎన్‌సిపి(అజిత్ పవార్ పార్టీ) నాయకుడు సచిన్ కుర్మీ శుక్రవారం రాత్రి ముంబైలోని బైకుల్లా ప్రాంతంలో గుర్తు తెలియని దుండగులు కత్తులతో దాడి చేసి దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ముంబై పోలీసులు తెలిపారు. ఈ హత్య ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కాశ్మీర్ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ముష్కరుల హతం

**శ్రీనగర్, (క్రైమ్ మిర్రర్):** జమ్మూకాశ్మీర్ కుప్వారా జిల్లాల్లో శుక్రవారం భద్రతా దళాలకు, ఉగ్రవాదులకు జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు మృతి చెందినట్లు భారత సైన్యం శనివారం వెల్లడించింది. ఈ మేరకు ఆర్మీ శనివారం ఎక్స్‌లో పోస్టు చేసింది. 'ఉగ్రవాదుల ఉనికికి సంబంధించి ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా శుక్రవారం భారత సైన్యం, జమ్మూ అండ్ కాశ్మీర్ పోలీసులు అలర్ట్ అయి సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభించాయి. కుప్వారా జిల్లాలో గుగల్‌ధర్ వద్ద ఉగ్రవాదులకు, భద్రతా దళాలకు జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరక్యాన్సర్ బాధిత యువకుడితో చంద్రబాబు భేటీ

# భరోసా ఇచ్చి ఫోటోలు దిగిన బాబు

**తిరుపతి, (క్రైమ్ మిర్రర్):** క్యాన్సర్‌తో చావుబతుకులతో కొట్టుమిట్టాడుతున్న ఓ యువకుడి చివరి కోరిక తీరిపోయింది. తిరుపతికి చెందిన క్యాన్సర్ బాధితుడు సురేంద్రబాబు (32) సీఎం చంద్రబాబుని కలిసి మాట్లాడాలని తాపత్రయపడ్డాడు. ఆయనతో కలిసి ఫొటో తీసుకుని మురిసిపోవాలనుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న చంద్రబాబు బాధితుడి చివరి కోరిక నెరవేర్చడానికి ముందుకొచ్చారు. సీఎం చంద్రబాబు వ్యక్తిగత సిబ్బంది ద్వారా విషయం తెలుసుకున్న చంద్రబాబు బాధితుడిని పరామర్శించాలని నిర్ణయించారు. తిరుపతిలో నివసిస్తున్న బాధితుడి దగ్గరికి వెళ్లి బాబు కాసేపు ముచ్చటించారు. అనంతరం ఇరువురు కలిసి ఫొటో దిగారు. తన కల నెరవేరడంతో సురేంద్రబాబు ఉబ్బితబ్బిబ్బయ్యారు. బాబు తనను కలవడానికి రావడంపై హర్షం వ్యక్తం చేశాడు. అందుకు సాయపడిన వారికి ధన్యవాదాలు తెలిపాడు. తన జీవిత చరమాంకంలో ఇది మరుపురాని ఘటన అని బాధితుడు భావోద్వేగానికి లోనయ్యాడు. అభిమాని కోరిక తీర్చిన సీఎం చంద్రబాబుపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే సురేంద్రబాబుకు క్యాన్సర్ మహమ్మారి నాలుగో దశలో ఉందని వైద్యులు తెలిపారు. దీంతో అతడు బతికే అవకాశం లేదని చెప్పారు. ు ఉగ్రవాదులు మృతి చెందారు. ఈ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది' అని భారత సైన్యం శనివారం ఎక్స్ పోస్టులో పేర్కొంది.

# దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బ

## ఇప్పటికే వరుస ఎన్‌కౌంటర్లలో 171 మంది హతం

## ప్రత్యేక బలగాలతో గాలింపుతో ఉనికికి సవాల్

**ఖమ్మం, (క్రైమ్ మిర్రర్):** దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని ఎదురుదెబ్బ తగులుతోంది. జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్లతో భారీ మావోయిస్టులు హతమవుతున్నారు. మవోయిస్టులను ఏరివేసేందుకు పోలీసులు ప్రత్యేక వ్యూహాలను రచిస్తున్నారు. వారిని పూర్తిగా అంతమొందించేందుకు అడవుల్లో జల్లెడ పడుతున్నారు. గత కొద్ది రోజులుగా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి మావోయిస్టులను మట్టుబెడుతున్నారు. ఎన్‌కౌంటర్‌తో ఈ ఏడాది ఇప్పటివరకు దంతెవాడ, నారాయణపూర్‌తో సహా ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ ప్రాంతంలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో భద్రతా దళాలు 171 మంది మావోయిస్టులను హతమార్చాయని పోలీసు అధికారులు తెలిపారు. 2026 నాటికి ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో మావోయిస్టులను అంతమొందించేందుకు ప్రభుత్వం కొత్త వ్యూహాన్ని రూపొందించింది. దీని కింద మరో 4 సీఆర్పీఎఫ్ బెటాలియన్లను బస్తర్‌లో మోహరిస్తున్నారు. బస్తర్‌లోని వివిధ జిల్లాల్లో సుమారు 4 వేల మంది సైనికులు నక్సల్ ఫ్రంట్‌లో మోహరిస్తారు. వీటిలో జార్ఖండ్ నుంచి 3, బీహార్ నుంచి 1 బెటాలియన్‌లను పంపుతున్నారు. తాజాగా శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లో భారీగానే మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులపై భద్రతా బలగాలు శుక్రవారం భారీ ఆపరేషన్ నిర్వహించాయి. దంతేవాడ-నారాయణపూర్ జిల్లా సరిహద్దులో భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. ఎన్‌కౌంటర్‌లో ఇప్పటివరకు 40 మంది నక్సలైట్లు హతమైనట్లు సమాచారం. ఇప్పటివరకు 30 మంది మృతదేహాలను పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. దీంతో పాటు భారీ సంఖ్యలో ఆటోమేటెడ్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలోని అబుజ్మద్ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. నారాయణపూర్-దంతెవాడ సరిహద్దులోని మాద్ ప్రాంతంలో నక్సలైట్ల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నక్సలైట్లు పెద్ద ఎత్తున బీభత్సం సృష్టించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారన్న పక్కా సమాచారంతో పెద్ద ఎత్తున భద్రతా బలగాలు రంగంలోకి దిగారు. అయితే జవాన్లు రావడం చూసి నక్సలైట్లు కాల్పులు ప్రారంభించారు.



సైనికులు కూడా ప్రతీకారం తీర్చుకున్నారు. భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో దాదాపు 30 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు భద్రతా బలగాలు తెలిపాయి. నిన్న ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లో 40 మంది హతమైనట్లు అంచా వేయగా, ఇంకా ఎక్కువ మందే హతమై ఉంటాయరని బలగాలు భావిస్తున్నాయి. ఎంత మంది నక్సలైట్లు హతమయ్యారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని సమాచారం. ఘటనా స్థలం చుట్టుపక్కల అన్ని ప్రాంతాల్లో విచారణ కొనసాగుతోంది. నిన్న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేతలు హతమైనట్లు సమాచారం. ఈ కాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి నంబళ్ల కేశవరావు, మిలిటరీ కమిషన్ ఇనఛార్జ్ ఆశన్న కూడా ఉన్నట్లు సమాచారం. అయితే నంబళ్ల కేశవరావు, ఆశన్న హతమయ్యారా లేక తప్పించుకున్నారా? అనేదానిపై క్లారిటీ రావాల్సి ఉంది. వీరి ఆచూకీపై పోలీసులు ఇంకా స్పందించలేదు.

# మహారాష్ట్ర పర్యటనలో ప్రధాని మోడీ

## మాతా జగదంబ ఆలయంలో ప్రత్యేక పూజలు

**ముంబై, (క్రైమ్ మిర్రర్):** ప్రస్తుతం మహారాష్ట్ర పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. వాశిమ్ జిల్లాలోని మాతా జగదంబ ఆలయాన్ని సందర్శించారు. అక్కడ నవరాత్రులు పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ ప్రజలందరూ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరుతూ పూజ నిర్వహించారు. అనంతరం, గుడిలోని సంప్రదాయిక ఢోల్‌ను వాయించారు. స్థానిక సంస్కృతి సంప్రదాయాల్లో మోదీ ఉత్సాహంగా మమేకమవడం చూసిన స్థానికులు హర్షధ్వానాలు చేశారు. భక్తులందరూ జయజయధ్వానాలు చేస్తూ అయ్మవారి నామస్మరణలో తరించారు. ఈ సందర్భంగా ప్రధాని నవరాత్రి వేడుక గొప్పదనాన్ని కీర్తించారు. కోట్ల మంది ప్రజలు ఈ పండుగ సందర్భంగా అమ్మవారిని కొలిచి తరిస్తారని అన్నారు. కాగా, ఆలయ సందర్శన సందర్భంగా మోదీ వెంట మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కూడా ఉన్నారు. మోదీతో కలిసి పూజలో పాల్గొన్నారు. అనంతరం మోదీ.. సంత్ సేవాలాల్ మహరాజ్, సంత్ రామారావ్ మహరాజ్ సమాధులను సందర్శించి నివాళులు అర్పించారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని బంజార జనులు సంస్కృతి, కళారూపాలను ప్రదర్శించే బంజారా విరాసత్ మ్యూజియంను ప్రారంభించారు. వ్యవసాయ, పశు సంవర్ధక శాఖలకు సంబంధించి రూ.23,300 కోట్ల విలువైన పలు



ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. రోజు ఉదయం నాదేండ్ ఎయిర్‌పోర్టులో దిగిన ప్రధాని హెలికాప్టర్ ద్వారా వాశిమ్ జిల్లాలోని మాతా జగదంబ మందిరాన్ని చేరుకున్నారు. తదుపరి ఆయన థానే, పూణెల్లో పలు మౌలిక వసతుల ప్రాజెక్టులు కూడా ప్రారంభిస్తారు. అనంతరం, 18వ విడత పీఎమ్ - కిసాన్ సమ్మాన్ నిధులను స్థానిక రైతులకు పంపిణీ చేయనున్నారు. ఈ విడతలో మొత్తం రూ.20 వేల కోట్ల నిధులను సుమారు 9.4 కోట్ల మంది రైతులకు మంజూరు చేసేందుకు ప్రభుత్వం గతంలో నిర్ణయించింది. దీంతో, ఈ పథకంలో రైతులకు మొత్తం రూ.3.45 లక్షల కోట్ల నిధులు బదిలీ చేసినట్టు అవుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# ఉదయనిధిపై ఆరోపణల వ్యవహారం

## పవన్ కళ్యాణ్‌పై తమిళనాటి ఫిర్యాదు

**చెన్నై, (క్రైమ్ మిర్రర్):** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై మదురైలో కేసు నమోదు అయ్యింది. తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయానిధి స్టాలిన్‌ను ఉద్దేశించి పవన్ కళ్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు గాను మధురైలోని కమిషనరేట్‌లో వాంజినాథన్ అనే న్యాయవాది ఫిర్యాదు ఇచ్చాడు. సనతాన ధర్మంపై ఉదయానిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను పవన్ వక్రీకరించి మాట్లాడాడని ఫిర్యాదులో తెలిపాడు. వెంటనే అతడిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరాడు. తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయానిధి స్టాలిన్ సనాతన ధర్మంపై గత ఏడాది సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. సనాతన నిర్మూలన సభలో ముఖ్య అతిథిగా హాజరైన స్టాలిన్ మాట్లాడుతూ.. మనం డెంగ్యూను, దోమలను, మలేరియాను లేదా కరోనాను వ్యతిరేకించలేం. వాటిని నిర్మూలించాల్సిందే. అలాగే సనాతన ధర్మాన్ని కూడా నిర్మూలించాలని ఉదయనిధి చెప్పారు. సనాతన అంటే సంస్కృతం నుంచి వచ్చిందని, ఇది సాంఘిక న్యాయం, సమానత్వాలకు, మహిళా సాధికారతకు వ్యతిరేకమని ఉదయనిధి స్టాలిన్ స్పష్టం చేశారు. అయితే.. ఈ వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వగా, బీజేపీ నాయకులు అప్పుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఇదే వ్యాఖ్యలపై తాజాగా పవన్ కళ్యాణ్ స్టాలిన్‌ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేయడంతో పాటు పరోక్షంగా స్టాలిన్‌కు వార్నింగ్ ఇచ్చారు. పవన్ మాట్లాడుతూ.. సనాతన ధర్మాన్ని ఎవరూ తుడిచిపెట్టలేరని, సనాతన ధర్మాన్ని తుడిచిపెట్టాలనుకున్న వారే తుడిచిపెట్టుకు పోతారని పవన్ కళ్యాణ్ వారాహి డిక్లరేషన్ సభలో ప్రకటించారు.

# ఎల్‌ఏసీ వెంబడి చైనా వేగంగా నిర్మిస్తోంది

## ఎయిర్ చీఫ్ అమర్ ప్రీత్ సింగ్ వెల్లడి

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** వాస్తవాధీన రేఖ వెంబడి, ముఖ్యంగా లద్దాఖ్ సెక్టార్‌లో చైనా వేగంగా మౌలిక వసతులు, నిర్మాణాలు చేపడుతోందని వాయిసేన చీఫ్, ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ శుక్రవారంనాడు తెలిపారు. ఇండియా సైతం అదే స్థాయిలో సరిహద్దుల వెంబడి సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేస్తున్నట్టు చెప్పారు. 'ఎయిర్ ఫోర్స్ డే' రానున్న నేపథ్యంలో శుక్రవరంనాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ, ప్రపంచంలోని వివిధ చోట్ల నెలకొంటున్న ఉద్రిక్తతలు, యుద్ధాలను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు దేశీయ ఆయుధ తయారీ వ్యవస్థలు ఉండటం చాలా ముఖ్యమని అన్నారు. 2047 నాటికి భారత దళాల వద్ద పూర్తిగా స్వదేశీ ఆయుధాలే ఉండాలన్నారు.మూడు యూనిట్ల ఎస్-400 మిజైల్ సిస్టమ్స్‌ను రష్యా నుంచి దిగుమతి అయ్యాయని, తక్కిన రెండు యూనిట్లను వచ్చే ఏడాది అందజేస్తామని ఆ దేశం వాగ్దానం చేసిందని ఒక ప్రశ్నకు సమాధానంగా ఏపీ సింగ్ తెలిపారు. ఇండియా వద్ద 83 లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్స్ (%ాజూాం%) ఉన్నారు. త్వరలోనే 97 మార్క్ 1, మార్క్ 2 ఎయిర్‌క్రాఫ్ట్ సేకరించనున్నామని చెప్పారు.

# ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగులకు కొత్త పథకం!

## ఉద్యోగశిక్షణతోపాటు ప్రతినెల రూ.5000 ఆర్థికసాయం

## కీలక నిర్ణయం దిశగా కేంద్ర ప్రభుత్వం

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** కేంద్ర ప్రభుత్వం దేశంలోని నిరుద్యోగులకు శుభవార్త తెలిపింది. దేశంలో ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగుల కోసం కొత్త పథకం ప్రారంభించింది. పిఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ పేరుతో ప్రతినెలా నిరుద్యోగులకు రూ.5000 ఆర్థిక సాయం అందించనుంది. కార్పొరేట్ అఫైర్స్ మంత్రిత్వశాఖ ఈ పథకం కింద నిరుద్యోగులకు కంపెనీలలో ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగులకు ఇంటర్న్‌షిప్ అందిస్తోంది. దేశంలో నిరుద్యో సమస్యకు పరిష్కరించే క్రమంలో కేంద్ర ప్రభుత్వం పిఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ తీసుకువచ్చింది. 2024 లో కేంద్ర బడ్జెట్ లో ఈ పథకం గురించి ప్రభుత్వం ప్రకటించింది. ఇండియాలోని టాప్ 500 కంపెనీలలో దేశంలోని 500 మంది నిరుద్యోగ యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పిస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ కోటి మంది నిరుద్యోగులకు పథకం కింద ఒకసారి రూ.6000, ఆ తరువాత ప్రతినెలా రూ.5000 ఇంటర్న్‌షిప్ ని ఆర్థిక సాయంగా అందజేస్తామని వెల్లడించారు. ఈ పథకం దశల వారీగా అమలు జరుగుతుంది.

# రాజేంద్రప్రసాద్ ఇంట తీవ్ర విషాదం

టాలీవుడ్ ప్రముఖ నటుడు రాజేంద్రప్రసాద్ ఇంట్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన కూతురు గాయత్రి (38) గుండెపోటుతో మరణించారు. శుక్రవారం రాత్రి గుండె వద్ద నొప్పిగా ఉందని ఆమె చెప్పడంతో వెంటనే హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గాయత్రి తుదిశ్వాస విడిచారు. అర్ధరాత్రి సుమారు 1గంటకు ఆమె మరణించారు. గుండెపోటు వల్లే గాయత్రి మరణించినట్లు వైద్యులు తెలిపారు. రాజేంద్ర ప్రసాద్‌కు ఒక కుమార్తెతో పాటు ఒక కుమారుడు ఉన్నారు. ఆమె మరణంతో రాజేంద్ర ప్రసాద్ కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గాయత్రి కుమార్తె సాయి తేజస్విని బాలనటిగా మహానటి చిత్రంలో నటించిన విషయం తెలిసిందే.





# వార్ 2 సెట్ లో అడుగుపెట్టిన ఎన్టీఆర్!!



దేవర సినిమాతో తెలుగు సినీ ప్రేక్షకులను అలరించిన జూనియర్ ఎన్టీఆర్, తన తదుపరి ప్రాజెక్ట్‌గా బాలీవుడ్ బ్లాక్‌బస్టర్ ఫ్రాంచైజీ 'వార్' సిరీస్‌లోని రెండవ భాగం 'వార్ 2'లో నటిస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు సినిమా ఇండస్ట్రీలో స్టార్ ఎన్టీఆర్ మరియు బాలీవుడ్ యాక్షన్ హీరో హృతిక్ రోషన్ కలిసి నటిస్తున్నఈ చిత్రం ప్రస్తుతం చర్చలు రేపుతోంది. ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి, ముఖ్యంగా ఈ ఇద్దరు నటుల కలయికను చూస్తుండటంతో అందరిలో ఆసక్తి నెలకొంది.

తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రంలో ఎన్టీఆర్ మరియు హృతిక్ రోషన్ కలిసి ఒక క్రేజీ డ్యాన్స్ నంబర్ చేయబోతున్నారు. ఈ ప్రత్యేక డ్యాన్స్ కోసం ప్రత్యేకంగా సెట్స్ ఏర్పాటు చేసి, షూటింగ్ జరుపుతున్నారు. ఈ నృత్యాన్ని ప్రఖ్యాత కొరియోగ్రాఫర్ వైభవ్ మీర్చంట్ రూపొందిస్తున్నారు, ఇది సినిమా యొక్క ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని భావిస్తున్నారు. 'వార్ 2' సినిమాకు సంబంధించిన నటీనటుల జాబితాలో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ మరియు కియారా అద్వాని ఉన్నాయి, మరి ఈ చిత్రాన్ని అయ్యన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. దీనిని యాష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తోంది, ఇది సినిమాకు మరింత పటిష్టతను ఇచ్చింది. ఈ చిత్రం ప్రత్యేకంగా ఎందుకు ఉందంటే, పాన్ ఇండియా స్టార్‌ల కాంబినేషన్, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రసిద్ధి చెందిన 'వార్' ఫ్రాంచైజీ, మరియు ప్రత్యేకమైన కథ ఆసక్తిని కలిగిస్తున్నాయి. అందువల్ల, 'వార్ 2' తెలుగు మరియు హిందీ సినిమా ప్రేక్షకులకు మరింత వినోదాన్ని అందించనుంది. ఎన్టీఆర్ మరియు హృతిక్ రోషన్ కలయిక, క్రేజీ డ్యాన్స్ నంబర్, యాక్షన్ సీన్స్ ఇవన్నీ కలిసి ఈ సినిమాను బ్లాక్‌బస్టర్‌గా మార్చుతాయని అంచనా వేయవచ్చు.



# ఆ క్రెడిట్ అంతా హీరోలకేనా.. హీరోయిన్లకు ఇవ్వరా: మాళవిక మోహన్

కోలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు సినిమా పరిశ్రమలో హీరోల ఆదిపత్యమే ఎక్కువగా ఉంటుందని చాలామంది హీరోయిన్‌లు లేవనెత్తారు. తాజాగా నటి మాళవిక మోహన్ ఇదే గోడును వ్యక్తం చేశారు. ఈ కేరళ బ్యూటీ కోలీవుడ్‌లో పేట చిత్రం ద్వారా అక్కడ ఎంట్రీ ఇచ్చి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. రజనీకాంత్ హీరోగా నటించిన ఆ చిత్రంలో శశికుమార్‌కు భార్యగా నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తరువాత ఈమెకు నటుడు విజయ్ హీరోగా నటించిన 'మాస్టర్' చిత్రంలో కథానాయకిగా నటించే అవకాశం వరించింది. అందులో ఈమె పాత్ర పరిధి తక్కువే అయినా చిత్రం హిట్ కావడంతో అందులో తానూ భాగం పంచుకున్నారు. ఆ తరువాత ధనుష్‌కు జంటగా నటించిన 'మారన్' తదితర చిత్రాల్లో నటించారు. తాజాగా విక్రమ్ కథానాయకుడిగా నటించిన 'తంగలాన్' చిత్రంలో ప్రత్యేక పాత్రను పోషించి పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు నటుడు కార్తీకి జంటగా 'సర్దార్%-%2' చిత్రంలో నటిస్తున్నారు. అదే విధంగా తెలుగులో ప్రభాస్‌కు జంటగా 'ది రాజాసాబ్' చిత్రంలో నటించే అవకాశాన్ని దక్కించుకున్నారు. దీంతో మాళవిక మోహన్ పాన్ ఇండియా నటిగా ముద్ర వేసుకుంటున్నారు. ఇకపోతే ఇటీవల ఈమె ఒక భేటీలో చిత్ర పరిశ్రమలో హీరోయిన్ల పరిస్థితిని ఏకరువు పెట్టారు. ఆమె మాట్లాడుతూ చిత్ర పరిశ్రమలో హీరోలతో పోలిస్తే హీరోయిన్లకు ప్రాముఖ్యతనివ్వడం లేదనన్నారు. ఒక చిత్రం వసూళ్ల పరంగానూ విమర్శల పరంగానూ మంచి విజయాన్ని సాధిస్తే ఆ క్రెడిట్ అవార్డులు హీరోలే పొందుతున్నారన్నారు. హీరోయిన్లు మాత్రం ఎక్కువగా గుర్తింపు రావడం లేదని వాపోయారు. అదే చిత్రం అపజయం పాలైతే అందులో నటించిన హీరోయిన్ దురదృష్టవంతురాలు అని ముద్ర వేస్తున్నారన్నారు.



# పండంటి బిడ్డకు జన్మనిచ్చిన హీరోయిన్ చిత్ర శుక్లా

టాలీవుడ్ స్టార్స్ చాలామంది ఇటీవల కాలంలో తల్లిదండ్రులయిన విషయం తెలిసిందే. నిన్న మొన్నటిదాకా వరుసగా టాలీవుడ్ లో పెళ్లి బాజాలు మోగగా, ఇప్పుడేమో వరుసగా పేరెంట్స్ అవుతూ వార్తల్లో నిలుస్తున్నారు పలువురు సెలబ్రిటీ కపుల్స్. తాజాగా తెలుగులో పలు సినిమాల్లో హీరోయిన్ గా నటించి మంచి గుర్తింపును సంపాదించుకున్న హీరోయిన్ చిత్ర శుక్లా పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అది కూడా కరెక్ట్ గా తన పెళ్లి ముహూర్తానికి గుడ్ న్యూస్ అందించింది అంటూ సోషల్ మీడియా వేదికగా ఈ శుభవార్తను అభిమానులతో పంచుకుంది. హీరోయిన్ చిత్రా శుక్లా సోషల్ మీడియా వేదికగా తను పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది అన్న విషయాన్ని పోస్ట్ చేసింది. నాలుగు రోజుల క్రితమే అంటే సెప్టెంబర్ 30న రాత్రి 9:31 తనకు బిడ్డ పుట్టాడని వెల్లడించిన బ్యూటీ, ఇదే ముహూర్తానికి తమకు పెళ్లి జరిగిందని, ఇప్పుడు అదే ముహూర్తానికి బాబు పుట్టడంతో ఆ టైమ్ అనేది తనకు మరింత స్పెషల్ గా మారింది అంటూ ఇంస్టాగ్రామ్ లో తన న్యూ బార్న్ బేబీ ఫోటోలను షేర్ చేసింది. ఆ ఫోటోలో అప్పుడే పుట్టిన చిత్రా శుక్లా వారసుడు చూడడానికి క్యూట్ గా ఉన్నాడు. ప్రస్తుతం ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ బ్యూటీ 2023 డిసెంబర్ లో వైభవ్ ఉపాధ్యాయ అనే పోలీసు అధికారిని పెళ్లాడింది. ఇప్పుడు మగ బిడ్డని ప్రసవించి, ఆ ఆనందాన్ని అభిమానులతో పంచుకుంటూ కొడుకు ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. దీంతో అభిమానులు ఈ సెలబ్రిటీ కపుల్ పేరెంట్స్ గా మారినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కాగా చిత్రా శుక్లా ఇండోర్ కు చెందిన అమ్మాయి. 2014 నుంచి ఈ బ్యూటీ సినిమాలు చేస్తూ వస్తోంది. బ్యాగ్రౌండ్ డాన్సర్ గా కెరీర్ ని మొదలు పెట్టిన ఈ హీరోయిన్ 2017లో రిలీజ్ అయిన 'మా అబ్బాయి' అనే తెలుగు సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కి పరిచయమైంది. పెద్దగా పాపులర్ కాకపోయినా చాలా వరకు సినిమాలలో నటించింది.

# మొదలైన తలపతి విజయ్ ఆఖరి చిత్రం



మిళ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టుల్లో ఒకటిగా భావిస్తున్నచిత్రం 'తలపతి 69' ఈ చిత్రంలో తలపతి విజయ్ హీరోగా నటిస్తుండగా, ప్రముఖ దర్శకుడు హెచ్ వినోత్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం పట్ల అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొనడం విశేషం. ఈ చిత్రంలో పూజా హెగ్డే కథానాయికగా కనిపించనుంది. అలాగే మలయాళ సినిమాల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించిన మమతా బాయిజు కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రముఖ నటులు ప్రకాష్ రాజ్, ప్రియమణి, నరేన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్ మరియు బాలీవుడ్ స్టార్ బాబీ డియోల్ వంటి సీనియర్ నటులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం అనిరుధ్ రవిచందర్ అందిస్తున్నారు. విజయ్ మరియు అనిరుధ్ కాంబినేషన్ గతంలో పలు విజయాలను అందించినందున, ఈసారి మళ్లీ మాజిక్ చేసేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ఈ చిత్రం తెరకెక్కుతోంది. 'తలపతి 69' చిత్రం పూజా కార్యక్రమం గ్రాండ్‌గా జరగగా, ఇందులో విజయ్, హెచ్ వినోత్ మరియు మిగతా తారాగణం హాజరయ్యారు. ఈ చిత్రం విడుదల తేదీని త్వరలోనే ప్రకటించనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. విజయ్ అభిమానులకు ఈ చిత్రం పండగలాంటిదిగా భావిస్తారు, మరియు ఇది విజయ్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని నమ్మకంగా భావిస్తున్నారు.



# పక్కోడి జీవితంలోకి తొంగి చూస్తే?

రామ్‌కార్తీక్, కశ్వి జంటగా నటిస్తున్న చిత్రం 'వీక్షణం'. మనోజ్ పల్లేటి దర్శకుడు. పి.పద్మనాభరెడ్డి, అశోక్‌రెడ్డి నిర్మాతలు. ఈ నెల 18న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్ చేతుల మీదుగా ఈ సినిమా టీజర్‌ని విడుదల చేశారు. చిత్ర యూనిట్‌కి భరద్వాజ్ శుభాకాంక్షలు అందించారు. పక్కోడి జీవితంలోకి తొంగి చూస్తే ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయో తెలిపే సినిమా ఇదని దర్శకుడు చెప్పారు. అందరికీ గుర్తింపు తెచ్చే సినిమా ఇదని హీరో రామ్‌కార్తీక్ నమ్మకంగా చెప్పారు. ఇంకా చిత్రయూనిట్ మొత్తం మాట్లాడారు.



# మెన్షన్ హౌస్ మల్లేష్

శ్రీనాథ్ మాగంటి, గాయత్రి రమణ, సాయి కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రధారులుగా, బాల సతీశ్ దర్శకత్వంలో కనకమేడల ప్రొడక్షన్స్ పతాకంపై రాజేష్ నిర్మిస్తున్న చిత్రానికి 'మెన్షన్ హౌస్ మల్లేష్' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ని దర్శకుడు శైలేష్ కొలను లాంచ్ చేసి చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. హీరో శ్రీనాథ్ మాగంటి వైట్ అండ్ వైట్‌లో బ్లాక్ షేడ్స్‌తో.. కింగ్ ఛైర్స్‌లో కూర్చుని ఇంటెన్స్‌గా చూస్తూ ఈ పోస్టర్‌లో కనిపిస్తున్నారు. ఇంకా గాయత్రి రమణ, సాయి కామాక్షి భాస్కర్ల, రాజేష్, మురళీధర్‌గౌడ్, రాజ్‌కుమార్ కసిరెడ్డిలను కూడా ఈ పోస్టర్‌లో చూడొచ్చు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Sreenu and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.